Reg No. 45 Estd: 1925
GOLKONDA PATRIKA HYDERABAD

సంపుటి: 3 సంచిక: 268
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: మంగళవారం
8-11-1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ;

101112

ఆటపోయి దెబ్బలాట!

పోలీసు కాల్పులు, అరెస్టులు గూడా

నెల్లు, నవంబర్ 7: ఇక్కడజరిగిన ఫుట్‌బాల్ ఆటఫలితంపై వివాదం బయలుదేరి కొట్లాటసూపందాల్పడంవల్ల ఫుట్‌బాల్ ఆటక్రీయలపై పోలీసువారు బాష్పవాయుబాంబుల విసరడం తుదకు ఫైరింగ్ చేయవలసిన అవసరంకూడా ఏర్పడటం జరిగినది.

ఇక్కడ స్థానికటీముకు బొలోగ్నాటీముకు జరిగిన పోటీలో రిఫరీ పక్షపాతం వహించినాడని అతనిపైదాడిచేయుటకు ప్రయత్నం జరిగినది. ఒక వ్యక్తి నోటిలోకి తుపాకినుండు వెళ్ళి మరణించాడు. నలుబదిమంది అరెస్టుచేయబడినారు. (యు. పి. ఐ.)

ఎస్.ఆర్.సి. సిఫారసులలో మార్పులకు అట్టే అవకాశం లేదు

సాంఘిక అన్యాయాల నిర్మూలనకే కాంగ్రెస్ కృషి

మరట్వాడా సోషల్ షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్‌ను ప్రారంభిస్తూ శ్రీ జె. వి. ఉద్బోధ

బొరంగాబాద్, నవం 6

"సమాజంలో సాంఘిక అసమానత్వాలు కొనసాగుతునే ఉన్నట్లయితే సామ్యవాదకరితి వ్యవస్థా నిర్మాణం సాధ్యపడదు. అందువల్లనే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ రాజ్యానుకూలమైన వర్గరహిత సమాజ నిర్మాణంకోసం సాంఘిక అసమానత్వాలను తొలగించడానికి సాయశక్తులా పాటుపడుతున్నది. నిస్వార్థకార్యకర్తలకుఎల్లప్పుడూకాంగ్రెస్‌లో స్థానంఉంది. అంటరానితనాన్ని నిర్మూలించడానికి కాంగ్రెస్ కంకణంకట్టుకుంది. ఇందులో అపజయఉంటూ ఉండదు. కాగా హరిజనులంతా కాంగ్రెస్‌లో చేరవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను" అని పి. సి. సి. అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు గారు ఇటీవల బొరంగాబాద్ వెళ్లినప్పుడు మరాట్వాడా సోషల్ షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ విజ్ఞప్తిచేశారు.

హైదరాబాద్ ప్రదేశ్ సోషల్ షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి అధ్యక్షతవహించారు. షెడ్యూల్డు తరగతులకొరకు కేటాయించబడిన వ్యవధి ముగిసినప్పటికీ కూడా కాంగ్రెస్ షెడ్యూల్డు తరగతులకు ప్రత్యేకతలు కల్పించగలదనే విశ్వాసంకలుగడంవల్ల తన పార్టీ కాంగ్రెస్‌లోనే చేరిపోయిందన్నారు.

డిప్యూటీ మంత్రి శ్రీ శంకరదేవ్ కాంగ్రెస్‌తోచేరినందుకు హరిజనులందరకూ అభినందనలుతెలిపి జాతి నిర్మాణ కార్యక్రమాల్లో హరిజనులు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెస్‌లోవిశ్వాసాన్ని ఉద్ఘాటిస్తూ యీ సమావేశంలో తీర్మానించబడింది. హరిజనుల బేదఖలీలను నిరోధించాలనీ, సాంఘిక అన్యాయాలను దూరం చేయడంలో సవర్ణ హిందువులు సహకరించాలనీ కోరుతూకూడా తీర్మానించబడింది.

ఈ సమావేశానికి 500 మంది హాజరయ్యారు.

ఆర్. టి. ఎస్. వదకు రాయబారం

హైదరాబాద్, నవం 7 :హైదరాబాద్ ప్రదేశ్ సోషల్ షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి, శ్రీమతి రాజమణీదేవి, (ఎం.ఎల్.ఏ) గార్లు ఆర్. టి. ఎస్. నుకలిసి ఆర్. టి. డి. లో ఉన్నతపదవులు షెడ్యూల్డు తగరతులవారికి ఇవ్వకపోవడం పట్ల ఆక్షేపణను తెలియబరిచారు. ఆర్. టి. ఎస్. తనుదర్యాప్తుకోగలదని హామీఇచ్చారు.

(ఎ. ఎన్. ఎస్.)

శిశు సంక్షేమం

హైదరాబాద్ నవంబర్ 6

శిశు సంక్షేమ సమస్యను జాతీయ ప్రాముఖ్యంగల సమస్యగా చూడడం ఎంతైనా అవసరం.

ఈ సమస్యయొక్క ప్రాధాన్యాన్ని గుర్తించి ఐక్యరాజ్య సమితి వారు ప్రత్యేకంగా ఒక పథకాన్ని తలపెట్టినారు. ఈ పథకాన్ని అనుసరించి జాతి,మత, రాజకీయ వర్గాల ప్రసక్తిలేకుండా అన్నిదేశాలతోను శిశు సంక్షేమంకొరకై విరాళాలు వసూలుచేయబడుతాయి. ఈ నిమిత్తమై భారత దేశంలో కూడా ఒక కమిటీ ఏర్పాటుచేయబడింది.

హైదరాబాదు రాష్ట్రంలో శిశు సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం మునిసిపాలిటి, ప్రయివేటు శిశు సంక్షేమ ప్రసూతి సంస్థలు, కాల్కాంజీ చారీ, అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన కమిటీ మున్నగు సంస్థల ద్వారా నిర్వహింపబడుచున్నవి. ఈ కార్యక్రమాలు ఇంకాకట్టుదిట్టంగా అమలు జరుపడానికి సంక్షేమ సంస్థలన్నిటినీ భారత జాతీయ శిశు సంక్షేమ సంస్థయొక్క హైదరాబాదు శాఖగా ఏర్పడినవి.

భారత దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 తేదీన-అంటే బాలలందు అత్యధిక ప్రేమగలవున ప్రధాన మంత్రి జన్మదినంనాడు అఖిల భారత దినోత్సవం జరుపడానికి నిర్ణయించిన్నిడింది.

ఈ సంవత్సరం 1955 నవంబరు 14 తేదీన బాలలదినోత్సవం జరుపడానికి హైదరాబాదు శాఖవారు నిర్ణయించారు. ఈ సందర్భంలో బాలలమేలుకూడా జరుపుతారు. కనుక ప్రజలు ఉదారంగా తమ విరాళాను ఈ క్రింది చిరునామాకు పంపవలెనని ఇందు మూలముగా విజ్ఞప్తి చేయడమవుతున్నది:-

1. సియాసత్ దినపత్రిక సంపాదకుడు, త్రిపబజారు, హైదరాబాద్
2. సెక్రెటరీ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ చైల్డ్ వెల్ఫేర్ సోషల్ సర్వీస్ డిపార్టుమెంటు డైరెక్టర్ బ్యాల్యం.

పి.సి.సి. అధ్యక్షుల సమావేశ పరిసమాప్తి

విద్యాసంస్థలకు గ్రాంటులు

పునరావాస కల్పన మంత్రిత్వ శాఖచే 6న్నరలక్షలు మంజూరు

న్యూఢిల్లీ- నవం 7

పశ్చిమ పాకిస్థాన్ నుంచి వచ్చిన నిరాశ్రయ విద్యార్థులకు విద్యగరుపుతూ ప్రభుత్వంచే గుర్తింపబడిన విద్యా సంస్థలకు కేంద్రపునరావాస మంత్రిత్వ శాఖ 6 న్నర లక్షల రూపాయలు గ్రాంటుగా మంజూరు చేసింది.

పంజాబులోని 15 కళాశాలలూ, 23 పాఠశాలలూ, ఉత్తర ప్రదేశ్‌లోని 3 కళాశాలలూ, 5 పాఠశాలలూ, బొంబాయి, పెప్సూ, ఢిల్లీ కచ్; మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలో వున్న మరికొన్ని విద్యా సంస్థలూ యీ ఆర్థిక సహాయాన్ని పొందుతాయి.

తొడలమీద టెలిఫోన్లు

యంత్రం వాడవలసినపద్ధతిపై జగజీవన్ రాం సూచన

హయిద్రాబాద్, నవంబర్ 7

"టెలిఫోన్లను తొడలమీదపెట్టుకొని మాట్లాడేఅలవాటును వదులుకోండి. ఆయంత్రం నమతలంలో ఉన్నట్లయితేనే ఎక్కువకాలం పని చేస్తుంది. టెలిఫోన్ వాడడాన్ని గూర్చి కేంద్ర కమ్యూనికేషన్లమంత్రి వర్తకులకు ఒక విజ్ఞప్తిచేశారు.

వర్తకులు పనుల తొందర్లో టెలిఫోన్‌లను తొడలమీదే ఉంచుకొని మాట్లాడుతూ ఉండడం దుకాణాల్లో సాధారణ విషయమే.

అలాగేసంగీతప్రియులు రేడియో లేదా గ్రామఫోన్ సంగీతాన్ని వినడానికి టెలిఫోన్‌లను ఉపయోగించవలదని కూడా ఆయన కోరారు.

రాజప్రముఖ్ వైఖరి

విశాలాంధ్రను గురించిన వార్తపై రాజభవన్ ప్రతినిధి ఖండన

హయిద్రాబాద్, నవంబర్ 7

హైద్రాబాదు రాజప్రముఖ్ నిజాంనవాబు విశాలాంధ్రా నిర్మాణానికి అనుకూలురుగా ఉన్నారనీ, అందువల్ల ఆంధ్రా ముఖ్యమంత్రితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారనీ స్థానిక పత్రికల్లో వెలువడిన వార్తను నేడు రాజభవన్ ప్రతినిధి ఒకరు ఖండించారు. నిజాం రాష్ట్రపు అధిపతి. పైగారాష్ట్రాల పునర్నిర్మాణం భారతప్రభుత్వంతో సంబంధించినవిషయం కావున యీవార్తకు అవకాశంలేదని ఆయనఅన్నారు.

సంయుక్తమహారాష్ట్రి వాంఛ

బెల్గాంనున్నగుచోట్ల హర్తాళ్

బెల్గాం, నవం7

సంయుక్త మహారాష్ట్రి నిర్మాణాన్ని కోరుతూ నిన్న బెల్గామంతటా హర్తాళ్ జరుపబడింది. అనేక ఊరేగింపులు సభలు జరుపబడ్డాయి. సినిమాలు కూడా నిన్న పని చేయలేదు. సాయంత్రం జంఖానా మైదానములో జరిగిన సభలో బొంబాయి రాజధానిగా సంయుక్తమహారాష్ట్రి ఏర్పరచాలని తీర్మానించబడినది.

భానాపూర్, నందగడ్, నిపాకి మున్నగు మరో 12 చోట్ల కూడా ఇలాగే సభలు జరిగాయి.

సికింద్రాబాదు తాజ్ మహల్ హోటల్‌లో శ్రీ గోలి ఈశ్వరయ్య (కాగితం వర్తకులు) గారు ఆలిండియా మాస్టర్ ప్రింటర్స్ ఫెడరేషన్ గవర్నింగ్ కౌన్సిల్‌కు ఆదివారంనాడు విందుచేశారు.

రాష్ట్రాలపునర్ నిర్మాణాన్ని సంకుచిత దృష్టితో ఆలోచింపరాదని నెహ్రూ ధేబర్‌ల అపీల్

కొత్త ఢిల్లీ, నవంబర్ 7

రాష్ట్రాల పునర్ నిర్మాణ సంఘ సిఫారసులపై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు వెల్లడించిన అభిప్రాయాల కాంగ్రెస్ హైకమాండ్ స్పష్టంగా అవగాహన చేసుకొనుటకై ఏర్పాటు చేయబడిన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుల సభ నేడిక్కడ ప్రారంభింప బడినది. దీనికి ఒక్క రాజస్థాన్ పి. సి. సి. అధ్యక్షులు తప్ప మిగతా అన్ని పి. సి. సి. ల అధ్యక్షులు హాజరయినారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కాంగ్రెస్ అధ్యక్షులు యు. ఎన్. ధేబర్ రాష్ట్రాల పునర్ నిర్మాణ సంఘ నివేదికపై కాంగ్రెస్ హైకమాండ్ తగు నిర్ణయాలకు రాగలిగేందుకుగాను పి. సి. సి. ముఖ్యులంతా సంపూర్ణ సహకారాన్ని ఇవ్వవలెనని కోరారు.

నేటి ఉదయం సమావేశానికి పి.సి.సి. అధ్యక్షులే కాక ప్రధాని నెహ్రూ గోవిందవల్లభ పంత్, డాక్టర్ కె.ఎన్. కట్జూ, మౌలానా అబుల్‌కలాం ఆజాద్, గుల్జారీలాల్ నందా, లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీమతి ఇందిరా గాంధి, ఖందూభాయి దేశాయి, బల్వంత్‌రాయ్ మెహతా, డాక్టర్ సయ్యద్ మహమూద్, యు. ఎస్. మల్లయ్య, శ్రీ మాధవన్ నాయర్ హాజరయినారు.

పి. సి. సి. అధ్యక్షులు తమతమ [illegible] తీర్మానాల బలపరుస్తూ ప్రసంగించారని అనిపిస్తున్నది. ఉదయపు సమావేశం తర్వాత కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులతో పి. సి. సి. అధ్యక్షులు ఇష్టాగోష్ఠి చర్చల జరిపారు. ఇందు ప్రధాని నెహ్రూ, మౌలానాఆజాద్, గోవిందవల్లభ పంత్, యు. ఎన్. ధేబర్, శ్రీజగ్‌జీవన్ రామ్ మరియు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శు లిరువురు పాల్గొన్నారు.

ధేబర్ ప్రసంగం

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ధేబర్ ప్రసంగిస్తూ ఈసమావేశం ఎస్.ఆర్, సి. ప్రతిపాదనలపై పి.సి.సి. ముఖ్యులు కాంగ్రెస్ హైకమాండ్‌ముందు తమ అభిప్రాయాల ఉంచుటకై ఏర్పరచబడినదని తెలిపారు. "ఈ సమావేశానికి ముందు గూడా పలువురు పి.సి.సి.అధ్యక్షులు, కాంగ్రెస్ వారులు నన్ను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీయొక్క ఇతర సభ్యులను కలవడమైనది. రాష్ట్రాల ముఖ్య మంత్రులు గూడా ఎస్.ఆర్.సి. సిఫారసులపై తమ అభిప్రాయాలను తమ రాష్ట్రాలలో వివిధ పార్టీలు ప్రజలు వ్యక్తీకరించిన అభిప్రాయాల వెల్లడి చేశారు. కాంగ్రెస్‌వాదులు కాంగ్రెసేతరులనుండి ఎ.ఐ.సి.సి.గూడా పలు ప్రతినిధివర్గాలు ఎస్.ఆర్.సి. సిఫారసులపై వచ్చి కలసి తమ అభిప్రాయాల వెల్లడించినవి." అని అన్నారు శ్రీ ధేబరు.

కాంగ్రెస్ అధ్యక్షులు దేశపు పలు ప్రాంతాలలో జరుగుతున్న ప్రదర్శనలు, సభలు సమావేశాలగూడా ప్రస్తావించారు. ఇందువల్ల వాతావరణం ఉద్రిక్తత చెందుతున్నదని ఎస్. ఆర్. సి. నివేదిక అంతర్జాతీయరంగంలోగూడా కొంతఆసక్తి కలిగించినదని, రాష్ట్రాలపునర్నిర్మాణాన్ని ఈ కారణమున విశాలదృక్పథంతో ఆలోచింపవలసి ఉన్నదని, ఇదిఒక ప్రధానమైన సమస్యఅని నుడివారు ధేబర్. రాష్ట్రాలు నూతన ప్రాతిపదికపైఏర్పరచబడబోతున్నవి అయినా ఆందోళన, నిరాశ పడవలసిన అవసరం లేదు. కాంగ్రెస్ హైకమాండ్ సరియైన నిర్ణయాలతీసుకొని ఈ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరింపగలదు అని తమ విశ్వాసాన్ని వెలిబుచ్చారు నీరు. ఈ సందర్భంలో పి.సి.సి. అధ్యక్షుల సంపూర్ణ సహాయ సహకారాలు కావాలని కోరారు.

నెహ్రూ పంత్‌ల ప్రసంగాలు

నేటి సాయంత్రంతో ముగిసిన పి.సి.సి. అధ్యక్షుల సమావేశంలో ప్రధానినెహ్రూ పండిత్‌పంత్ ప్రసంగించారు. వీరు ఎస్ ఆర్.సి. సిఫారసుల విశాల దృక్పథంతో పరిశీలించాలని భాషావాదము జాతీయ ఐక్యతకు భంగం కలిగించేలా పరిణమింపనివ్వరాదని కోరారు.

"భాష ప్రధానమైనదే, ఇందు సందేహంలేదు. అయినను ఇది మనను వేరుచేసి జాతీయ ఐక్యతకు [illegible] కలిగించేలా ఉన్నదని, ప్రమాదకరంగా మారుతున్నదిట. [illegible] పూర్తి బలంతో విచ్ఛిన్నకర శక్తుల ఎదుర్కొని దేశం ఆర్థికంగా సాంఘికంగా పురోభివృద్ధి చెందేలా చూడాలి. స్వల్పవిషయాలపై సమయాన్ని వృథాపుచ్చకూడదు. జాతీయ ఐక్యతను భంగంచేసే ఏచర్యలకు దేశీయులు దిగవద్దని నేను కోరుతున్నాను" అని నెహ్రూ తెలిపారు. రేపు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పి.సి.సి. అధ్యక్షుల అభిప్రాయాల పరిశీలిస్తుంది. (యు.పి.ఐ.)

ఇండోనీషియా సైనిక ప్రధానాధికారి

మేజర్ జనరల్ అబ్దుల్ హారిస్ నాసుషన్ నియామకం

జాకార్తా, నవంబర్ 7

ఇండోనీషియా సైనికప్రధానాధికారిగా అబ్దుల్ హారిస్ నాసుషన్ నేను నియమింప బడినాడు. ఈ హోదాలో ఇతన్ని నియమించుటకై కల్నల్ శ్యాంక్‌నుండి మేజర్ జనరల్‌గా మార్చబడినాడు.

మేజర్ జనరల్ బాంబాంగ్ ఉటోయోస్థానే మేజర్ జనరల్ నాసుషన్ నియమింపబడినాడు. ఉటోయో నియామకాన్ని సైనికాధికారులు గుర్తింపకపోవడంపైననే ప్రభుత్వంలో పేచీలువచ్చి ఆలీశాస్త్రామిజోజో మంత్రివర్గపతనం జరిగినది.

యు. పి. ఐ.

అక్టోబరు విప్లవం

మాస్కోలో ఉత్సవం

మాస్కో, నవం 7

1917 అక్టోబర్ విప్లవోత్సవాలు నిన్న మాస్కోలో అత్యుత్సాహంతో జరిగాయి. గతరాత్రి నగర వీధులన్నీ నేల ఈనినట్లయినవి. సోవియట్ యూనియన్ ప్రస్తుత నాయకుల జీవప్రమాణపు చిత్రాలు, కమ్యూనిస్టు ఉద్యమనేతల చిత్రాలు [illegible] భవనాలమీద అలంకరింపబడినాయి. ఎల్లెడలా ఎర్రజెండాలు రెపరెపలాడాయి.

సోవియట్ యూనియన్‌లోగల 15 రిపబ్లిక్‌ల పటాలు, చిహ్నాలూ అలంకరింపబడి మాస్కో టెలిఫోన్ ఎక్స్ఛేంజి భవనం 25 వేల విద్యుద్దీపాలతో శోభాయమానంగా వెలిగింది.

నగరప్రధానస్థలాలలో నేడు: రేపు దాదాపు 4 వేల సంగీత సమ్మేళనాలు జరుగుతున్నాయి.

తెలంగాణా రాష్ట్రంలో వాణిజ్య వ్యాపారాలు

దెబ్బతినబోవని సికింద్రాబాద్ వర్తకుల తీర్మానం

సికింద్రాబాద్, నవంబర్ 7

ఇటీవల జనరల్‌బజారులోని నెండిబంగారువర్తకులు సమావేశమై ఎస్. ఆర్. సి. నివేదికను పరిశీలించినారు. ఈ సమావేశానికి బూర్గుమహాదేవ్, బూర్గుకిష్టయ్య, ఎ. వెంకయ్య, ఎ. నరసయ్య, అన్నంరామలింగం మొదలగువారు హాజరయినారు. దీనిలో ఎస్. ఆర్. సి. సిఫారసుల ఆక్షేపిస్తూ ప్రత్యేక తెలంగాణారాష్ట్రం ఏర్పడవలెనని, తెలంగాణారాష్ట్రం ఏర్పడటంవల్ల వ్యాపారవాణిజ్యములు దెబ్బతినబోవని తీర్మానించబడినది. ఈసమావేశంలో ఆమోదింపబడిన తీర్మానాన్ని ప్రధానిమ్రూ కేంద్ర హోంమంత్రి పండిత్‌పంత్ కాంగ్రెస్ అధ్యక్షులు యు. ఎన్. ధేబర్, హెచ్. పి. సి. సి. అధ్యక్షులు జె. వి. నరసింగరావుగారలకు టెలిగ్రాంచేశారు.

కె.ఆర్. వీరాస్వామి ఎం.ఎల్.ఎ. నిన్న కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి జగ్‌జీవన్ రామ్‌నుకలసి హరిజనులఇబ్బందులు సమస్యల వివరించి ప్రత్యేకతెలంగాణారాష్ట్రం ఏర్పడటమే శ్రేయస్కరమని ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

లాలాగూడా ఆర్. అండ్ ఎస్ వార్డు కాంగ్రెసుకమిటీ ఎమ్. సూర్యనారాయణగారి అధ్యక్షతన సమావేశమై అవశిష్టహైద్రాబాద్ రాష్ట్రి నిర్మాణాన్ని బలపరుస్తూ తీర్మానించినది.

విశాలాంధ్ర వాదన

శ్రీ జగజీవన్ రామ్‌ను డి. రామస్వామి, ఎ. బాసప్ప, కె.నాగన్న, జె.వి. ముత్యాలరావు, ఎమ్. ఆర్. శ్యామ్‌రావు, ఎమ్.రామాంజాచారి, ఎస్. ఆర్. బాబయ్య, జె. బాలక్‌దాస్, బాలారామ్‌గారలుకలసివిశాలాంధ్రఏర్పడవలెనని కోరారు. తమ అభిప్రాయాన్ని ప్రధాని నెహ్రూ, పండిత్‌పంత్, ధేబర్‌గారలకు తెలుపవలసినదిగా కోరారువీరు.

తెలుంగాణా కమ్యూనిస్టుపార్టీ

శాంతియతపద్ధతులలో రాష్ట్రాల పునర్నిర్మాణ ఆందోళనను కొనసాగింపవలసినదిగా తెలంగాణా కమ్యూనిస్టుపార్టీ ప్రజల కోరినది. సికింద్రాబాద్, వరంగల్‌లలో జరిగిన ఇటీవలిసంఘటన విమర్శిస్తూ ఇట్టి పద్ధతులు సరియైనవికావని తెలుపుతున్నది ఈ పార్టీ.

పి. డి ఎఫ్. శాసనసభా పార్టీ కార్యవర్గం ఒక ప్రకటనలో తెలంగాణా విదర్భరాష్ట్రాలు బొంబాయి ద్విభాషారాష్ట్రం [illegible] కోరినది. [illegible] ఎస్)

తెలంగాణా ఆర్థికస్థితి గతులపై భిన్నస్వరాలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇకనామిక్స్‌లో జరిగిన గోష్ఠిలో

హైద్రాబాద్, నవంబర్ 7

తెలంగాణా ఆర్థిక స్థితిమతనుగూర్చి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇకనమిక్స్ ఏర్పాటుచబడిన గోష్ఠిలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ గోష్ఠికి డైరెక్టర్ ఆఫ్ బ్యూరో ఆఫ్ ఇకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో కొందరు తెలంగాణా ఆంధ్రరాష్ట్రంలో చేరాలని మరికొందరు తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా జేయాలని కోరారు. వీరి వాదనలోని సారాంశం ఇది:-

మీర్ అక్బర్ అలీఖాన్ ఎం.పి:- ఇట్టి విషయాలపై త్వరపడి ఒక నిర్ణయానికి రావడం సరికాదు. ఎస్. ఆర్. సి. అందువల్లనే ఆంధ్ర తెలంగాణాల ఏకీకరణకై అయిదుసంవత్సరాల గడువు ఇచ్చినది. ఈ లోగా తెలంగాణా ప్రజాభిప్రాయం ఒక స్పష్టరూపానికి రాగలదు. ఈ విషయమై నేను తటస్థంగా ఉండదలుస్తాను.

అహమద్ మొహియొద్దీన్ ఎం.పి:- తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రం చేయాలి. ఇది ఆర్థికంగాపరిపుష్టంగా ఉంటుంది. తెలంగాణా ఆదాయం రు. 19 కోట్ల వరకు ఉండగలదు. పరిపాలనాయిరు. 17.20కోట్లు అవగా రు. 1.8 కోట్లు మిగులుఅన్న మాట. ఇప్పుడేఆర్థికస్థితిగతుల గూర్చి ఎక్కువగా ఊహించడం అంతగా సరికాదు. ప్రస్తుత హయిద్రాబాద్ రాష్ట్రంలో 15 శాతపు సేద్యయోగ్యమగు భూమి తెలంగాణాలో ఉండగలదు. తొలి పంచవర్ష ప్రణాళికలోని స్కీముల పూర్తితో దీనిలోనినాలుగు లక్షల ఎకరాలు సాగుబాటులోనికి వస్తుంది. ఆంధ్రలో వ్యవసాయయోగ్యమైన భూమిలో 30 శాతము నీటిపారుదలక్రింద ఉన్నది. ఆంధ్రలో తెలంగాణా చేరిన ఇక్కడ హెచ్చుగాగల భూమిఇస్తు అక్కడి స్థాయికి తేబడగలదన్న వాదనను నేను సమర్థింపలేను. ఇందువల్ల లోటు మరింత అధికం కాగలదు. పారిశ్రామికంగా ఆంధ్రకన్నా తెలంగాణా చాలా అభివృద్ధిస్థితిలో ఉన్నది తెలంగాణాలో అభివృద్ధి స్కీములు పూర్తి చేయబడటంతో ఇక్కడ ఉద్యోగావకాశాలు హెచ్చగలవు. ఏటా పెరిగే జనాభాలో పదిశాతము నాకు ఉద్యోగాలు చూపడం తెలంగాణాలో ఏమంత కష్టం కాదు. హైద్రాబాద్‌కన్నా భారత యూనియన్‌లో చిన్నవైనరాష్ట్రాలు కేరళ, ఒరిస్సా, విదర్భ కలవు. హయిద్రాబాద్ నగరం రాష్ట్రవిభజనతర్వాత కొంత వాణిజ్యపరంగా దెబ్బతినగలదేమో?

విద్యుత్ దహనం

నిదురిస్తుండగా 23సంవత్సరాల యువతి మరణం

కలకత్తా, నవం 7

గతరాత్రి కలకత్తా డాక్స్‌లోని ఇంజనీరింగ్ క్వార్టర్స్‌లోని తన పడక గదిలో నిద్రించిన 21 సంవత్సరాల యువతి విద్యుత్ దహనమునకు పాల్పడినది. ఈమె గది తలుపులు బ్రద్దలుకొట్టి పోలీసులు లోనప్రవేశింపగా బెడ్‌ల్యాంప్‌యొక్క ఎలక్ట్రిక్ తీగ ఇంకా మండుతూనే ఉన్నది. ఈమె భర్తకు త్వరగా రావలసినదిగా పిలుపు ఇవ్వబడినది.

ఎస్. వి. నాయక్:- తెలంగాణా ఆర్థికంగా స్వయంపోషకం కానేరదు. తెలంగాణా ఆదాయం రు. 17 కోట్లు ఉంటే వ్యయం రు. 20.1 కోట్లుఉంటుంది. ఇదికాకమున్నుండు ఈ లోటు ఇంకా హెచ్చుతుంది. తొలిపంచవర్షప్రణాళికలోని పథకాలు గేషన్ స్కీములు పూర్తిఅయిన జలసౌకర్యం హెచ్చి వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతవి. నిజాం సాగర్ ప్రాజెక్టు పరిస్థితి చూచిన ఇరిగేషన్ అభివృద్ధికై కార్మికులు పెట్టుబడి ఆంధ్రనుండే రావలసి రాగలదేమో ననిపిస్తుంది. ఎస్. ఆర్. సి. విశాలాంధ్ర 1961 తర్వాత ఏర్పడాలని సూచించినది. అందుకు భిన్నంగా ఏదీ జరుగరాదు. విశాలాంధ్ర ఏర్పడిన రాజధాని నగరానికై చేయవలసినది రు. 4 కోట్లు మిగిలి ఈ రెండుప్రాంతాల అభివృద్ధికిగాను వినియోగింపవచ్చును.

ప్రొఫెసర్ కేశవఅయ్యంగార్:- తెలంగాణా వెనుకబడిన ప్రాంతం. దీని ఆర్థికస్థితి సంతృప్తికరంగాలేదు, ఆంధ్రఆర్థికస్థితి ఇంతకన్నా అధ్వాన్నంగా ఉన్నది. అందువల్ల ఈరెంటిని కలుపడం రోగిష్టిమీద ఇంకా కొంతభారం వేసినట్లవుతుంది. సాంస్కృతికంగా కూడా ఆంధ్ర తెలంగాణాకు ఛేదం కలదు. దీనికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలి.

నరసింహాచారి:- చిన్నరాష్ట్రాలు ఏర్పడటంవల్ల కేంద్రం పై భారం హెచ్చుతుంది. ఇవి బలహీనంగా ఉంటాయి.

శంకరనారాయణ:- ఆంధ్రతెలంగాణాల ఏకీకరణవల్ల వీని వ్యవసాయ పారిశ్రామిక శక్తులు మేళవింపబడి రెండు ప్రాంతాల సాధారణ ప్రజల అభివృద్ధికి దోహదం లభింపగలదు.

శ్రీదివాత్యా తన అధ్యక్ష ప్రసంగంలో ఇలా తెలిపారు:

ప్రస్తుత హయిద్రాబాద్ రాష్ట్రి ఆదాయంలో అవశిష్టహైద్రాబాద్ రాష్ట్రి ఆదాయం 60 శాతము, వ్యయము 74 శాతము ఉంటుంది. వ్యయంలో పొదుపుచేయవలసినఅవసరం అధికంగా ఉండగలదు. తెలంగాణాతోకన్నా ఆంధ్రలోపన్నులహెచ్చింపుకు అవకాశాలున్నాయి. వ్యావసాయికంగా అభివృద్ధి చెందిన ఆంధ్రజాతీయ సంపదలు రు. 625 కోట్లుకాగా ప్రస్తుత హయిద్రాబాద్ రాష్ట్రంలో రు. 400 కోట్లు. రాజకీయ సాంస్కృతిక విషయాల అటుంచి [illegible] ఏకం చేసినంత ఆర్థిక [illegible] ప్రయోజనం సాధింప [illegible] ఎస్.)

సోషలిస్టు ఎం. ఎల్. ఎ నిరశన దీక్ష

హైద్రాబాద్, నవం7

బెల్లంపల్లిలో సోషలిస్టు ఎం. ఎల్. ఎ. కె. రాజమల్లు నిరశన దీక్షను ప్రారంభించి నేటికి అయిదురోజులయినది.

గడచిన మూడు వారాల నుండి సాగుతున్న బొగ్గుగని కార్మికుల సమ్మె సంతృప్తికరంగా పరిష్కరింప బడుటకు కార్మికులు మేనేజిమెంటువారు ఒక ఒప్పందానికి వచ్చుటకై నైతికమైన ఒత్తిడిని తేవడానికు శ్రీ రాజమల్లు నిరశన [illegible] ప్రారంభించారు.

విదేశాంగ మంత్రుల చర్చలు

మూడురోజులపాటు వాయిదా

జెనీవా, నవం 6

నేటిఉదయం నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు సమావేశమైనప్పుడు బ్రిటిష్ విదేశాంగ మంత్రి మాక్‌మిలన్ జర్మన్ ఏకీకరణ విషయమై పశ్చిమదేశాల ప్రతిపాదనను పూర్తిగా బలపరిచి సోవియట్ విదేశాంగమంత్రి మాలటోవ్‌ను ఏమి ప్రశ్నలడిగారు. ఈ ప్రశ్నలు జర్మన్ ఏకీకరణ, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు జరపడం, జర్మన్ ప్రతినిధులతో ఒడంబడిక చేసుకోవడం మున్నగు అంశాలకు సంబంధించి వున్నవి.

సోవియట్ విదేశాంగమంత్రి మాలటోవ్ నేటి మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ఆ ఏడు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. మాక్‌మిలన్ పేర్కొన్న ప్రశ్నలలో ముఖ్యమైన ప్రశ్నే లేదని మాలటోవ్ అన్నారు.

జర్మన్ ఏకీకరణ ప్రశ్న పశ్చిమదేశాల ప్రతిపాదనలో "నేటో" మరియు పశ్చిమ ఐరోపా సమాఖ్య సభ్యత్వానికి యిచ్చినంత ప్రాధాన్యతను ఎందుకు పొందలేదని మాలటోవ్ ప్రశ్నించారు.

ఐరోపా భద్రతకు విరోధం చేయని ప్రతిపాదనల్ని చర్చించకుండటం మేలని చెప్పి మాలటోవ్ పశ్చిమదేశాల ప్రతిపాదనల్ని విమర్శించారు.

విదేశీ మంత్రుల స్వదేశాగమనం

నేటి సమావేశానంతరం సోవియట్ విదేశాంగ శాఖామంత్రి మాలటోవ్ కొందరు కార్యదర్శులతో సహా మాస్కోకు బయలుదేరి వెళ్ళిపోయారు.

ఫ్రాన్సు విదేశాంగ శాఖామంత్రి పినేకూడా పారిస్‌కు బయలుదేరి వెళ్ళి అక్కడ మరి నిదర్గ సమావేశంలో పాల్గొన్నారు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి మాక్‌మిలన్ పారిస్‌మీదుగా లండన్ వెళ్ళారు.

ఐక్యరాజ్యసమితి సోమవారం నాడు కౌన్సిల్ సభలో ఈ విషయమై చర్చలో పాల్గొంటారు.

విదేశీ పత్రికా విలేకరులకు ప్రకటనలు యివ్వడానికి యిబ్బంది లేదు.

అమెరికా విదేశాంగమంత్రి డల్లస్ చియన్నాకు బయలుదేరి వెళ్ళారు.

మూడు రోజులపాటు విదేశాంగ మంత్రుల చర్చలు వాయిదాపడినవి.

గడియారము

రూ. 6/- మాత్రమే.



15 జాయల్స్ 10 సం॥ గ్యారంటితో వైట్ గలిగిన. 6/- గడియారము నేడే వ్రాయండి. నూరప్రదింపులు ఇంగ్లీషులోమాత్రమే. హిల్ మన్ ట్రేడింగ్ కంపెని పోస్టుబాక్స్ 1099- ఢిల్లీ.

8 వ సంయుక్త వారము

వి. శాంతారామ్ వారి

ఝనక్-ఝనక్-పాయల్ బాజె

తా॥ సంధ్య, గోపీకృష్ణ, భగవాన్, మనోరమ,

ప్రభాత్

హైద్రాబాదు.

ప్యారడైజ్

సికింద్రాబాదు.

మన్మథ నం॥ ఆశ్వయుజ బ॥ నవమి
సూ. 5-6 మఘ. రా. 11-24
ప. వ. 1-38 మొ; 3-8 వరకు.
దినం 28-18
సూ. ఉ. 6-3; సూ. అ. 5-27

ఇది భయమా

ఒకడు - భయముచేత దానమిచ్చును. అయితే అందువలన ఆ ప్రకారమేమిలేదు. దానమియ్యకపోతే చంపుతాము అని దాతను ఎవరూ భయపెట్టడము లేదు. కాని దాత పడకలో కాలసర్పముండగా దానిని చూపించి అతడిని తప్పించుట భయపెట్టుట కాదు. ఆ మాత్రము భయమును చూపుట సరియైన విషయమే.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1955 నవంబర్ 8 మంగళ వారము

రాష్ట్రాల పునర్విభజన: కొన్ని సమస్యలు

రాష్ట్రాల పునర్నిర్మాణసంఘ సిఫారసులను అనుసరించి త్వరలోనే రాష్ట్రాల పునర్విభజన జరుగనున్నది. కమిషన్ చే సిఫారసు చేయబడి ప్రజల్లో నూటికి 90 మందికి పైగా కోరుతున్న ప్రత్యేక తెలంగాణారాష్ట్రమే యేర్పడే అవకాశాలు అత్యధికంగా కానవస్తున్నవి. ప్రత్యేక తెలంగాణాగాని, విశాలాంధ్రగాని యేర్పడినచో యేర్పడనున్న కొన్ని సమస్యలను గురించి యీ సందర్భములో ఆలోచించుట అవసరం.

ఈ సందర్భంలో ఉత్పన్నమయ్యే సమస్యలలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యకు విశేష ప్రాధాన్యమున్నది. హైద్రాబాదు స్టేటును విభజనగావించే సిఫారసు వెలువడిన నాటినుండి ప్రభుత్వ ఉద్యోగులలో తీవ్ర సంచలనం ప్రారంభమైంది. విభజనవల్ల ఉద్యోగులకు కొంత యిబ్బంది కలుగుమాట వాస్తవం. దానిని సాధ్యమైనంత తగ్గించుటకై ప్రయత్నాలు జరుగుట అవసరం. ప్రభుత్వోద్యోగులకు తాము యే స్టేటులో నుండే స్వేచ్ఛ యిచ్చుట సమంజసము. కాని అట్లు చేసినచో ఆంధ్రులతో పాటు ముస్లింలేగాక కొందరు కర్నాటక, మహారాష్ట్ర ఉద్యోగులుకూడ నూతన హైద్రాబాద్ రాష్ట్రాన్నే ఎన్నుకొనే సూచనలు కానవస్తున్నవి. అప్పుడు నవ హైద్రాబాద్ రాష్ట్రంలో అవసరానికి మించిన ఉద్యోగులుండి కొంత మందిని తగ్గించవలసిన అవసరమేర్పడవచ్చును. అందుచే ముందుగానే జాగ్రత్తపడి ఉద్యోగుల విభజన గావించుటకై కర్నాటక, మహారాష్ట్ర ఉద్యోగులను ఆయా రాష్ట్రాలకు పంపి ఆ భాషలు నేర్చిన కొందరు ముస్లిం ఉద్యోగులను కూడ పంపుటవలన సమస్యా పరిష్కారం కాగలదు.

త్వరలోనే రాష్ట్ర విభజన జరుగనున్నది కావున యీ మధ్యకాలంలో పెద్దపెట్టున ఉద్యోగ మార్పులు, ప్రమోషన్లు, ఉద్యోగులను తొలగించుట యిత్యాది విషయాలు జరుగరాదని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తెలియవస్తున్నది. ఇది సరియైన సూచన. హైద్రాబాద్ ప్రభుత్వంవారీ సూచనసంపూర్ణంగా అమలు పరుస్తారని ఆశిస్తున్నాము. కొన్ని ప్రభుత్వ శాఖలలో ఒకే మాతృభాష వారిని విశేషంగా నియమించుట జర్గుచున్నది. సంధికాలంలో జరిగే అట్టి నియామకాలు ముమ్ముందు సమస్యలుగా తయారుకాగలవు. అందుచే రాష్ట్ర పునర్విభజన జరుగువరకు వేచియుండుట అవసరం.

ప్రభుత్వ ఉద్యోగులు ఒక ప్రాంతీయభాషను నేర్చుకొనవలెనను నిర్బంధమున్నది. ప్రాంతీయ భాషలలో నొకటి మాతృభాషగా గలవారు మరొక ప్రాంతీయ భాష కూడ నేర్చుకొనుటకు నిర్బంధింపబడుచున్నారు. ఈ విధానాన్ని ఖండిస్తూ మేమెన్నియో పర్యాయములు మా అభిప్రాయాన్ని ప్రకటించియున్నాము. ఒక ప్రాంతీయభాష మాతృభాషగా గలవారిని మరొక ప్రాంతీయ భాష నేర్చుకొనుటకు నిర్బంధపెట్టుట అర్థరహితము. భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడనున్న [illegible] యియమాన్ని అమలు పరచి కొందరి ఉద్యోగుల ఇంక్రిమెంట్లు నిలిపివేయుట హాస్యాస్పదముగా నున్నది. రాష్ట్ర పునర్విభజన జరిపేవరకు యీ నియమాన్ని అమలు పరచరాదని మేము ప్రభుత్వానికి సూచిస్తున్నాము.

హరిజనులలో ఐక్యత

శ్రీ జగజీవనరాం ఉద్బోధ

హైద్రాబాద్, నవం 7

'ఏ పరిస్థితుల్లోగాని హరిజనులు సమైక్యంగా ఉంటేనే వారు ప్రగమించగలరు. హరిజనులు తమ అభివృద్ధికొరకు తమ కోర్కెలను తీర్చుకొనుటకై పట్టుపడుతున్నారు కావున హరిజనుల్లో విభేదాలు కల్పించాలని కొందరు ప్రయత్నిస్తున్నారు.' అని కేంద్రమంత్రి శ్రీ జగజీవనరాం బక్షీ బ్యారాగులోగల దళితజాతిలీగ్ హైద్రాబాద్‌శాఖ కార్యాలయంలో ఏర్పాటైన హరిజనుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

తాను హరిజనుల ప్రయోజనాల దృష్టితో ఇంకా రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం నివేదికను పరిశీలిస్తున్నానని శ్రీ జగజీవనరాం అన్నారు. హరిజనులు, దళిత జాతీయులు తమ కొరకు మార్గాన్ని నిష్కంటకం కావించిన పూర్వనాయకులను విస్మరింపరాదని ఆయన అన్నారు.

దళితజాతిలీగ్ మంచిపని చేస్తున్నదంటూ ఇప్పటికి షెడ్యూల్డు తరగతులఫెడరేషన్‌వారు కొందరుఇందులో జేరారనీ కొన్నాళ్ళుపోతే వెనుకబడిఉన్న బ్రాహ్మణులు కూడా ఇందులో చేరగలరనీ జగజీవనరాం అన్నారు.

పంజాబ్ కార్మికమంత్రి చౌదరి సుందర్‌సింగ్ ప్రసంగిస్తూ హరిజనులు, దళితజాతివారలు, షెడ్యూల్డు తరగతులమధ్య సంపూర్ణ సమైక్యత అవసరమన్నారు.

[illegible] శంకరదేవ్ [illegible] మంత్రిని [illegible] కలుసుకొనుటకు [illegible] వెళ్ళినపుడు మంత్రిగారి వెంట బళ్ళారి అసిస్టెంట్ కమీషనర్, డి.కె.యన్.పి. గారలున్నారు.

హెలికాప్టర్లనుండి ట్రాఫిక్ కంట్రోల్

మార్షల్ బుల్గానిన్ ఆగమన సందర్భంలో

న్యూఢిల్లీ, నవం 7

సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ రాజధాని నగరానికివచ్చినప్పుడు ట్రాఫికును కంట్రోలు చేయడానికి మొట్టమొదటి సారిగా హెలికాప్టర్లు వాడబడగలవు.

పోలీసులు యీ హెలికాప్టర్లలోఎక్కి ఆకాశంనుండి ట్రాఫిక్‌ను కంటోలుచేస్తారు, వీరు హెలికాప్టర్లలో యెగురుతూ ట్రాఫిక్ డైరెక్షన్‌లను బ్రాడ్‌కాస్టుచేస్తారు.

సోవియట్ ప్రధాని భారత దేశ పర్యటన నిమిత్తం 6 విమానాలు, ఒక ప్రత్యేక రైలునియమింపబడుతున్నవి.

రాయచూరు జిల్లాలో డిప్యూటీ రెవిన్యూమంత్రి పర్యటన

భూమ్యాదాయ, ఆబ్కారీ, దేవాదాయశాఖల డిప్యూటీ మంత్రి శ్రీ పల్లెర్ల హనుమంతరావుగారు 1955 అక్టోబరు16వ తేదీనుంచి25వ తేదీవరకు రాయచూరు, దేవదుర్గలింగస్లూరు, కుష్టగీ, సింధునూర్, మాన్వీ, గంగావతి, కొప్పల్, మునీరాబాదు ప్రాంతాలలో పర్యటించారు.

ఈప్రాంతాలలో వారు కలెక్టరు ఆఫీసు, మరియు తహశీలు డివిజన్ కచేరీలను ల్యాండ్‌రికార్డు ఆఫీసును ఇంకా ఇతర కార్యాలయాలను తనిఖీచేశారు.

ఈపర్యటన సందర్భంలో డిప్యూటీ మంత్రిగారు భూముల స్వాధీనం, హరిజనులకు భూముల కేటాయింపు, శిస్తుల వసూలు, ఆబ్కారీ తక్కావీల బకాయాలు మొదలగు వాటికి సంబంధించిన కేసులను జాగ్రత్తగా పరిశీలించి, కొన్ని నంబరీ కేసులలో డిప్యూటీ కలెక్టరు, తహశీల్దారు ఇచ్చిన తీర్పులను చూచారు. పర్యటనలో తమవెంట వున్న డిప్యూటీ కలెక్టర్లకు, తహశీల్దారులకు ఆదేశమిస్తూ వారికార్యాలయాలకు సమాచారంకొరకు వచ్చే రైతులకు సంతృప్తికరమైన సమాధానాలిచ్చుటకు వలసినదిగా కోరారు.

మంత్రిగారు తమ పర్యటనలో ప్రజలను సర్వోదయ కార్యక్రమాలలో పాల్గొనవలసిందనీ భూదీ ఉపయోగించవలసిందనీ విజ్ఞప్తి చేశారు. ప్రజాసేవకుడు గ్రామస్తులలో కార్యకర్తగా వ్యవహరించాలి. దైనందిన అధికార అనధికార కార్యక్రమాలలో అతడు గ్రామస్తులకు సహాయపడినట్లయితే వారు అతనిని విశ్వసించి గ్రామ కమిటీలకు చందా లిస్తారు. ప్రజలనుంచి స్వచ్ఛందంగా శ్రమదానాన్ని లభింపజేసేటందుకే భారత సేవక్ సమాజంలో ఏర్పాటు చేయబడిందని మంత్రిగారు తెలిపారు.

ఆచార్య వినోబాభావే తలపెట్టిన భూదానయజ్ఞం హయిద్రాబాదుకు గర్వకారణమైనది. ఎందుచేతనంటే ఈఉద్యమం ఇక్కడే జన్మమందింది. ఈ యజ్ఞానాన్ని సఫలీకృతం చేయడానికి కార్యకర్తలంతా తోడ్పడాలి. ప్రజాసేవకుడు ఎల్లప్పుడూ మారుమూలగ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు సహాయపడుతూ వుండాలని వారన్నారు.

డిప్యూటీ మంత్రిగారు ముద్గల్, మాస్కీ, కనకగిరి దేవాలయం, జగన్నాథస్వామి దేవాలయం, హుల్దీ దేవాలయం, తురకల్దొడ్డిలోని సాంఘిక సంక్షేమ కేంద్రం మున్నగు చోట్ల బహిరంగసభలలో ప్రసంగించారు. గ్రామస్తులు ఇంకా పాత పద్ధతుల ప్రకారమే ఆలోచిస్తున్నారనీ, స్వాతంత్ర్యం వచ్చినా వారిలో మార్పేమీ కలుగలేదనీ అంటూ, అహింసా సిద్ధాంతంపై విశ్వాసముంచి కష్టించి పనిచేసి దేశసౌభాగ్యాన్ని హెచ్చించండని మంత్రిగారు గ్రామస్తుల నుద్బోధించారు.

ఉపమంత్రిగారు గంగావతి జంగమర్కులగూడలోని ప్రాథమిక పాఠశాలకు పారితోషికోత్సవం జరిపారు. రాయచూరులో ఐక్యరాజ్య సమితి దినోత్సవ సభకు అధ్యక్షత వహించారు. ఇంతేగాక కమ్యూనిటీ ప్రాజెక్టు గ్రామాలైన హిట్టనహాళ్, అల్లనగర్, నారాయణపేటలను సందర్శించారు.

డిప్యూటీ మంత్రిగారు హంపీ శిథిలాలనుకూడా సందర్శించారు. అక్కడికి వెళ్ళినపుడు మంత్రిగారి వెంట బళ్ళారి అసిస్టెంట్ కమీషనర్, డి.కె.యన్.పి. గారలున్నారు.

విశాలాంధ్రనినాదంతెలంగాణ ప్రజలది కాదు

కరీంనగర్ జిల్లా కార్యవర్గం తీర్మానం

(మన విలేఖరి)

కరీంనగర్, నవం 7

కరీంనగర్ జిల్లాకాంగ్రెస్‌కార్యాలయంలో శ్రీ డి. హన్మంతరావుగారి ఆధ్యక్షతన జిల్లాకార్యవర్గ సమావేశము జరిగినది యీనెల 2 వ తేదీన జరిగినది.

శ్రీ డి. హన్మంతరావుగారు రాష్ట్రాల పునర్నిర్మాణం గురించి ఫజలలీ కమీషన్ చేసిన సిఫారసులను పేర్కొనుచు ముఖ్యముగా మనరాష్ట్ర విషయంలో కమిషన్ చేసిన సిఫారసు మహత్తరమైనదనీ కేవలం మనమంతా దీనిపైన మనఅభిప్రాయములు తెలుపుకొనుట ముఖ్యావసరమనీ తెలిపిరి. రాజప్రముఖ వ్యవస్థను అంతమొందించుటను ఆయన ఆక్షేపించుచూ కొన్ని సరిహద్దు సర్దుబాట్లు సిఫారసులలో జరుగవలెననిరి.

తర్వాత శ్రీ శ్రీపతిరావుగారు ఫజలలీ రిపోర్టును ఆమోదిస్తూ యీ క్రింది తీర్మానాన్ని ప్రవేశపెట్టిరి:-

రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ కమిషన్‌వారు దేశంలోని రాష్ట్రాలను పునర్నిర్మించుటకై చేసిన సిఫారసులను సాధారణంగా అంగీకరించుచు హైద్రాబాద్ రాష్ట్రమువరకు చేసిన సూచనలకు సంపూర్ణాంగీకారాన్ని ప్రకటించుచున్నాము. తక్షణ విశాలాంధ్ర కావాలి అనే నినాదం తెలంగాణ ప్రజానీకం నినాదంకాదని ఈ సమావేశము తీర్మానించుచున్నది.'' తీర్మానంపై శ్రీ లక్ష్మీనర్సింహారావుగారు జగిత్యాల మాట్లాడుచు సందిగ్ధ తీర్మానానికి అసమ్మతి తెలుపుచూ 1961లోనైనా ఏలాటి ఆలస్యము లేకుండా విశాలాంధ్ర ఏర్పడాలని లేక శాశ్వత తెలంగాణమైనా రూపొందాలని నిష్కర్షగా తెలుపాలని కోరిరి. శ్రీ పి. వి. కిషన్‌రావుగారు (సుల్తానాబాద్) మాట్లాడుతూ [illegible] ఏర్పాటుకావాలనికోరిరి. శ్రీ చేపూరి రాజం (జగిత్యాల)గారు మాట్లాడుచు ఫజలలీ కమీషన్ రిపోర్టులు యథాతథంగా ఒప్పుకోవాలని తెలిపిరి. శ్రీ శ్రీరంగారావుగారు ప్రత్యేక తెలంగాణ యేర్పాటుకావాలని బలపరిచిరి. శ్రీ నంగయ్యగారు యేదో ఒకటి యిప్పుడే తేల్చాలని తెలిపిరి. శ్రీ వై. హన్మంతరావుగారు కమీషన్ సిఫారసునువివరిస్తూ 1961వరకు కాలయాపన మనకు అనుభవం కల్గించుటకు తప్ప వేరుకాదనీ అప్పటికి ఎన్నిక అయ్యే ప్రతినిధుల ద్వారా మనరాష్ట్రము బాగోగులు పునరాలోచించుటకు ఆస్కారం కల్గింపబడినదని సూచించిరి. తర్వాత తక్షణమే శాశ్వతతెలంగాణమునిర్మించు సవరణను తీర్మాన ప్రతిపాదకులు శ్రీపతిరావుగారు ఆమోదించిరి. ఆతర్వాత తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినది.

ప్రత్యేక తెలంగాణమే మాఅభీష్టం

భువనగిరి పట్టణ కాంగ్రెస్, గుమాస్తా యూనియన్ల తీర్మానాలు

(మా విలేఖరి)

భువనగిరి, నవం 7

భువనగిరి పట్టణకాంగ్రెసుకార్యవర్గం యీనెల 2వ తేదీరాత్రి సమావేశమై ఫజల్‌అలీ కమిషన్ నివేదికను అభినందిస్తూ తెలంగాణమును ప్రత్యేక రాష్ట్రంగానే యేర్పాటు చెయ్యాలని ఏకగ్రీవంగా తీర్మానించింది.

శ్రీ వడ్లకొండ నర్సింహారావుగారు 23-10-55 తేదీన పరమపదించినందులకు విచారమునువెల్లబుచ్చుతూ వారి ఆత్మశాంతికొరకై పట్టణ కాంగ్రెస్ కార్యవర్గం 5 నిమిషములు మౌనప్రార్థన సలిపినది.

మరునాడు గుమాస్తా యూనియన్ కార్యవర్గముకూడ సమావేశమయి ప్రత్యేక తెలంగాణ నిర్మాణాన్ని కోరుతూ తీర్మానం కావించింది.

ఒడంబడికలు హామీలు పరిపాలన వ్యవహారములలో సరిగా పాసగవి కావు. కనుక విశాలాంధ్రవాదుల ప్రచారానికి ఏమాత్రములోనుకావలదని గుమాస్తా యూనియన్ కార్యవర్గము కార్మికులను ప్రత్యేకంగా ప్రజలను తమ తీర్మానము ద్వారా హెచ్చరించింది. స్వార్థపరుల విశాలాంధ్ర ప్రచారం కూడా నిరసింపబడింది.

మెదక్ జిల్లా ప్రజాభిప్రాయం

శ్రీ జె. రాంరెడ్డి (ఎం.ఎల్.ఏ) ప్రభృతుల ప్రకటన

(స్వ. వి)

మెదక్, నవం 7

శ్రీ జె. రాంరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు మరి 7 గురు యీ దినవ పత్రికా ప్రకటన చేయుచున్నారు.

'మెదక్‌జిల్లా ప్రజంతా విశాలాంధ్రను కోరుతున్నారని డి-సి-సి అధ్యక్షులు కావించిన ప్రకటన, అసత్యము, నిరాధారమునని తెలుపుతున్నాము. ఇటీవలగా కొందరు జిల్లాలో విశాలాంధ్రీ ప్రచారము చేయుచున్నారు. తెలంగాణలో అత్యధిక సంఖ్యాకులు విశాలాంధ్రను కోరుతున్నారనుట సత్యమును తలక్రిందొనర్చుటయే. ప్రజాభిమతాన్ని మన్నించి ఫజలలీ కమీషన్ నివేదిక ప్రకారం ప్రత్యేక తెలంగాణరాష్ట్ర నిర్మాణమే జరుగాలని కోరుతున్నాము.'

జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

మెదక్‌జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండారెడ్డిగారిలా వ్రాస్తున్నారు:

'కిసాన్లు, వర్తకులు, కార్మికుల అభిప్రాయాలు నేను కనుగొన్నాను. కొందరు వ్యక్తులు విశాలాంధ్రీకొరకు కావిస్తున్న ప్రచారానికి వీరెవ్వరి బలముగాని, అభిమతముగానిలేదు. వీరంతా ప్రత్యేక తెలంగాణమునే వాంఛిస్తున్నారు.'

తెలంగాణా ప్రజల అభీష్టం

[illegible] నవంబర్ 7

ఖమ్మం జిల్లాకార్వు మాఖలం గ్రామకమిటీ అధ్యక్షులు, ఖమ్మం తాలూకా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు శ్రీ జూపెల్లి వెంకటరంగారావుగారు యిలా ప్రకటిస్తున్నారు:

'ఫజలలీ కమీషన్ చేసిన సిఫారసులపై మొట్టమొదట తమ హర్షాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రిగారు అకస్మాత్తుగా 'విశాలాంధ్రీ నిర్మాణం జరగాలని ప్రకటించడం శ్రీ రంగారెడ్డిగారికేగాక యావత్ తెలంగాణ వాసులకు ఆశ్చర్యాన్ని కలిగించిందనటంలో అతిశయోక్తి లేదు. అయితే శ్రీ ముఖ్యమంత్రిగారు ఫజలలీ కమీషన్‌కు సాక్ష్యం యిచ్చేటప్పుడే ఈ విషయం ఎందుకు స్పష్టం చేయలేదో యిన్నిరోజుల తరువాత నేడు అకస్మాత్తుగా యిలా ప్రకటించవలసిన అవసరం ఏమి కలిగిందో అర్థం కావడంలేదు. తెలంగాణ రైతుకూలీ ప్రజలంతా నేడు 1961 వరకుప్రత్యేక తెలంగాణనే కోరుతున్నారు. రోం నగరంనెర్పుతూ శ్రీ చెన్నారెడ్డిగారు యిచ్చిన తెలుగుభాష మాట్లాడే తెలుగు తాలూకాలైన గద్వాల, ఆలంపూరు, కొడంగల్లు, తాండూరులతోకలపి ఫజలలీ కమీషన్ చేసిన సిఫార్సుల ప్రకారం ప్రత్యేక తెలంగాణ-రాష్ట్రాన్ని నెలకొల్పడమే శ్రేయస్కరం కాగలదు.'

కోస్గిటౌన్ కాంగ్రెస్ తీర్మానము

కోస్గి, నవం 4

అక్టోబరు 23వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీ యన్. తేజప్ప అధ్యక్షతన కోస్గి టౌన్ కాంగ్రెసు కమిటీ సమావేశం జరిగింది. దినవ తీర్మానము అధ్యక్షపీఠమునుండి ప్రవేశపెట్టబడి యేకాభిప్రాయంతో అంగీకరింపబడింది.

కోస్గి టౌన్ కాంగ్రెసు కమిటీ ఎస్. ఆర్. సి. నివేదికపై చర్చించినది. జిల్లానే యూనిట్‌గాగోరినూలికి నూరుపాళ్ళు తెలుగు ప్రాంతమైన కోడంగల్ తాలూకా గుల్బర్గా జిల్లాలో ఉండుటవలన కర్నాటక రాష్ట్రములో చేర్చుట అన్యాయము అసమంజసమని భావించుచున్నది. కనుక ఈ తాలూకా ప్రజల తీర్పు వాంఛను పురస్కరించుకొని భాగోళికముగా సాంస్కృతికముగా భాషాయుక్తముగా అంత తెలుగు ప్రాంతమైన కోడంగల్ తాలూకాను పరిసర తెలుగు రాష్ట్రమగు హైద్రాబాదులోని 22మైళ్ళదూరముతోనున్నమహబూబునగరం జిల్లాలో చేర్చుటకై శీఘ్రచర్యగైకొనుటకై ఈ కమిటీ తాలూకాజిల్లా మరియు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులనుమరియుహయిద్రాబాద్ ముఖ్యమంత్రి గారిని ప్రార్థించుచున్నది.

తపాలా ఉద్యోగి విద్యుక్తధర్మపరత

వరదల్లో కూడా ప్రభుత్వ ధనాన్ని కాపాడిన వైనం

కటక్, నవంబర్ 7

ఒక తపాలా శాఖ ఉద్యోగి ప్రభుత్వ ధనాన్ని తనవద్ద భద్రపరచి ఒరిస్సా వరదలరోజుల్లో తానువరదల మధ్య ఉండి కూడా మూడురోజుల తర్వాత సహాయం అందజేసిన అధికారులకు ఆధనాన్ని స్వాధీనంచేసిన విధ్యుక్త ధర్మపరతను సర్కిల్ డైరెక్టరు శ్రీ ఆర్.పి. సింగ్ ఇక్కడ పేర్కొన్నారు.

రఘునాథపూర్ సబ్ పోస్టుమాస్టర్ ఇంట్లోనే ఆఫీసుఉండేది. వరదలు తనఇంటిని ముంచివేసినందున ప్రభుత్వ ధనాన్ని ఒక పోస్టుసంచిలో భద్రపరచి తనతోపాటు ఒక రక్షిత ప్రాంతానికి కొనిపోయి 3 రోజులు కాపాడాడు. ఆతర్వాత అతడున్న ప్రాంతానికి సహాయం అందజేయడానికి అధికారులురాగా ఆసంచీని వారి స్వాధీనంచేశాడు.

సర్కిల్‌లో వరదలవల్ల 230 పోస్టాఫీసులు మునిగిపోయినా ఇటువంటివారివల్లనే ప్రభుత్వపు ఆస్తికి జరిగిన నష్టంచాలా కొద్దిపాటిదని సర్కిల్‌డైరెక్టర్ పేర్కొన్నారు.

(యు.పి.ఐ.)

స్వామీ సీతారాం ఆరోగ్యం

గుంటూరు, నవం.

ప్రముఖఆధ్యాత్మికనాయకుడు స్వామీ సీతారాంకు నిన్న సాయంత్రం ప్రైవేట్ నర్సింగ్ హోంలో కిడ్నీలఆపరేషన్ జరిగింది. ఆయన నిన్న ఉదయము చాలారుగ్మత్త పాలయ్యారు. ప్రస్తుతం ఆయన కోలుకొంటున్నటులతెలుస్తున్నది. ఆయనవయస్సు72

లేఖావళి

కమిషన్ సిఫారసును ఆమోదించాలి

ఆర్యా,

తక్షణమే విశాలాంధ్రనిర్మాణము లొందరపాటు కాగలదు. విశాలాంధ్రకొరకు ఫజలలీ కమిషన్ నిర్ణయానుసారముగా ఆమోదించక సత్వరమే విశాలాంధ్ర అయితీరవలయునని లొందరపడడం ఆశ్చర్యము విశాలాంధ్ర కోరేవారందరు తమ స్వార్థంకొరకుకోరుచున్నారు. ప్రజల క్షేమము కొరకు కాదని తెలియుచున్నది. తెలంగాణ విద్య, రాజకీయ పరిజ్ఞానములో వెనుకబడివున్నారని, సక్రమంగా విచారించి ఫజలలీ కమీషన్‌వారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని యేర్పరచ వలయునని సూచించిరి. ప్రజలు విశాలాంధ్ర కోరుతున్నారని చేసే తప్పుడు ప్రచారం పచ్చి బూటకం. తెలంగాణా ప్రజలు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్నే కోరుతున్నారు. ప్రజల కోరికలు తుడిచిపెట్టి విశాలాంధ్ర కోరే నాయకులు ప్రజలకుద్రోహముచేయుచున్నారు. బాధ్యతగల ఫజలలీ కమిషన్ సిఫారసును అందరూఆమోదించుట అవసరం.

ఇట్లు

కె. మల్లయ్య

కవాడిగూడ-సికింద్రాబాద్

రిఫరెండం మేంచిది

ఆర్యా!

ఫజలలీ కమీషను నివేదిక వెలువడినప్పటినుండి విశాలాంధ్ర నిర్మాణ విషయంలో అనుకూల, ప్రతికూల అభిప్రాయ ప్రకటనలు జరుగుతున్నాయి. అటు విశాలాంధ్ర వాదులూ, ఇటు తెలంగాణా వాదులూ, తామేది కోరుతున్నారో, ప్రజలంతాకూడా అదేకోరుతున్నట్లు భావిస్తున్నారు. అందుచేత అసలు తెలంగాణా ప్రజలు ఏమి కోరుతున్నారనే విషయం ఎవరికీ తెలియడం లేదు. ఈ విషయం తేల్చడానికి ఒక్కటే పరిష్కార మార్గం ఉంది. కొత్త రాష్ట్రములు ఏర్పడకముందే, తెలంగాణాలో వారి అభీష్టముతెలుసుకోడానికి అంటే విశాలాంధ్ర కావాలా! లేక తెలంగాణా కావాలా అన్న విషయంపై ప్రజాభిప్రాయ సేకరణ జరుగాలి. ఈ ప్రజాభిప్రాయాన్ని మన్నిస్తే అందరికీ సంతృప్తికరమయిన పరిష్కారం జరుగడానికి అవకాశం ఉంటుంది.

ఇట్లు

కో. హ. శివాజీరావు

యూనివర్సిటీ విద్యార్థి

హైదరాబాద్ | 5-11-55

భూదాన కార్యకర్తల సమావేశం

మధిర, నవం 7

ఖమ్మంజిల్లా భూదాన సమితి కార్యకర్తల సమావేశం నవంబర్ 18 న ఇక్కడ జరుగుతుంది. దీనికి స్వామీజీ, ఉమ్మెత్తల కేశవరావు తదితరులు హాజరవుతారు. ఆచార్య వినోబాభావే ఆగమన సందర్భంలో కార్యక్రమ వివరాలు ఇందు నిర్ధారింపబడుతాయి.

ఉర్దూను అభివృద్ధిపరచుట హైదరాబాద్ ప్రజల విధి!

ఇదారాఉర్దూ అదబియాత్ భవన శంకుస్థాపనోత్సవంలో ముఖ్యమంత్రి ప్రసంగం

హయిద్రాబాద్, నవంబర్ 7

"గత అర్ధ శతాబ్దంనుండి హయిద్రాబాద్ ఉర్దూ సారస్వతానికి కేంద్ర స్థానంగా అభివృద్ధిచెందింది. ఉస్మానియా విశ్వవిద్యాలయ స్థాపనతో ఉర్దూబోధనా భాషయైఉర్దూకు ప్రాముఖ్యం హెచ్చింది. హయిద్రాబాదు ఎల్లప్పుడూ ఉర్దూను అభిమానిస్తూనేఉంది'' అని రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ రామకృష్ణరావుగారు నిన్న పంజగుట్టలో ఇదారా అదాబియత్ ఉర్దూ భవనానికి శంకుస్థాపన జరుపుతూ అన్నారు.

గత యేడాది హయిద్రాబాదు రాష్ట్రం హిందీప్రచార సభవారితో కూడి దేవనాగరి, ఉర్దూ లిపుల్లో కుతుబ్‌షాహి రాజుల చరిత్రను ప్రకటించడానికి పూనుకున్న ఇదారా కృషిని ముఖ్యమంత్రి అభినందించారు. ఇందుకు రాష్ట్రప్రభుత్వము రు. 7500 విరాళమిచ్చింది కూడా.

"కుతుబ్‌షాహి రాజులు తర్వాత ఉర్దూకు ఢిల్లీకేంద్రమైంది. దాదాపు అర్ధశతాబ్దిక్రితం మళ్లీ ఉర్దూ హయిద్రాబాదుకు తేబడి ఇక్కడ అభివృద్ధిచెందింది. సర్ అక్బర్ హైదరీ ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని స్థాపించడంతో ఉర్దూ ప్రాముఖ్యం హెచ్చింది. హయిద్రాబాదులో పుట్టిన ప్రతివారూ ఉర్దూభాషాభివృద్ధికై తమ సాయశక్తులా కృషిచేయడం విధి'' అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ఇదారాకార్యదర్శి డా॥ మొహిదీన్ గౌదరీజోద్ కృతజ్ఞతలు సమర్పించారు.

ఇదారా మేనేజింగ్ కమిటీఅధ్యక్షుడు నవాబ్ లియాకత్ జంగ్ కూడా ప్రసంగించారు. (ఎ.ఎన్.ఐ)

రాజకీయపక్షాలమధ్య ఒడంబడిక

జాతీయాభివృద్ధి ప్రణాళికల అమలునకై యు.పి. ముఖ్యమంత్రి సూచన

లక్నో, నవంబర్ 7

దేశంలో జాతినిర్మాణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు జరుపడానికై వివిధరాజకీయ పక్షా

ప్రజాభిమతం, స్వయంపోషకత్వం, మితితమయ్యే కొత్తరాష్ట్రం

తెలంగాణా రాష్ట్రం: దాని ప్రమాణం

[1]

శ్రీ హెచ్.సి. హెడా ఎం. పి.

ఫజులలీ కమిషన్ సిఫారసుచేసిన అవశిష్ట హయిద్రాబాద్ లేక తెలంగాణా రాష్ట్రమును గూర్చి వ్యతిరేకవాదులు చేస్తున్న ప్రచారాన్ని తక్క వితర్కాలను ఖండిస్తూ, తెలంగాణారాష్ట్ర స్వరూపస్వభావాలు పరిపాలనా ఆర్థికస్థితిగతులు మధ్యనిషేధం ప్రవేశపెట్టినా ఈరాష్ట్రఆర్థికస్థోనుతకు ఏవిధంగా భంగం వాటిల్లబోదో తగువివరములుఅం కెలతోసహా శ్రీహెడా వ్రాసిన వ్యాసాన్ని ఆరు విభాగాలుగా నేటినుండి పాఠకులకు అందిస్తున్నాం. పాఠకులు ఈసదవకాశాన్ని వినియోగించుకొందురని మాతలంపు. సం॥

అవశిష్ట హైద్రాబాద్ రాష్ట్రమును ఏర్పరచుటకు రాష్ట్రాల పునర్ నిర్మాణ సంఘము సిఫారసు చేయుట తెలంగాణా ప్రజలందరికి అధిక సంతృప్తిని కలిగించినది. ఇందువల్ల కలుగబోవు ప్రయోజనాలు అత్యంత స్పష్టమైనవి. నీటిని కాదనుటకు శంకించుటకు వీలు లేదు. అందువల్ల విశాలాంధ్ర నాదనను ఒక మూలకు త్రోసివేయవచ్చును. కాని కొందరికి తెలంగాణా అతిచిన్న రాష్ట్రము కాగలదన్న భావన ఏర్పడవచ్చును. ఈ వరకే పత్రికలలో అవశిష్ట హైద్రాబాద్ రాష్ట్రము చిన్నగా ఉండగలదన్న ప్రచారము కలదు. ఉద్దేశాలకు వెలియై ప్రశాంతంగా నిష్పాక్షికంగా ఆలోచించిన ప్రతిపాదిత హైద్రాబాద్ లేక తెలంగాణా రాష్ట్రము ప్రజలు సంతోషిస్తున్నంతగా చిన్న రాష్ట్రము కానేరదు. వారి అనుమానాలకు తావుండబోదు.

ఎస్. ఆర్. సి. ప్రతిపాదనలు

తొలుత మనము యథార్థాంశాల పరిశీలిద్దాం. రాష్ట్రాలపునర్ నిర్మాణ సంఘం సిఫారసుచేసిన పదహారు రాష్ట్రాలలో మూడు రాష్ట్రాలు తెలంగాణాకన్నా చిన్నవి. జనాభా దృష్ట్యా ఇవి ఏ విధంగా చిన్నవో చూడండి:-

1. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం దీని జనాభా 44 లక్షలు.
2. విదర్భ 76 లక్షలు.
3. అస్సాం 97 లక్షలు.

ఇక హైదరాబాదు లేక తెలంగాణా రాష్ట్రజనాభా 113 లక్షలు. వైశాల్యం దృష్ట్యా చూచిన తెలంగాణా రాష్ట్రంకన్నా చిన్న రాష్ట్రాలు మూడుకలవు. అవిఇవి:- 1. కేరళ 14980 చదరపుమైళ్ళు 2. విదర్భ 36810 చదరపుమైళ్ళు. 3. పశ్చిమ బెంగాల్ 34590 చదరపు మైళ్ళు. జనాభాదృష్ట్యా ఈపదహారు రాష్ట్రాల జనాభాలో తెలంగాణా రాష్ట్రపుది 3 శాతముకన్నా కొద్దిఎక్కువ (3589లక్షలు) వైశాల్యంలో ఈ పదహారు రాష్ట్రాల వైశాల్యం 1554490 మైళ్ళలో మన రాష్ట్రపు వైశాల్యం 3.5 శాతముకన్నా అధికముగా ఉండగలదు.

ఈ రాష్ట్రాల గూర్చి కొద్దిసేపు విచారిద్దాం. ఇవి పరిమాణంలో చిన్నగా ఉన్నవని ఎంతమంది ఆందోళన చేస్తున్నారు. తెలంగాణా రాష్ట్రంకన్నా ఇవిచిన్నవిగా లేవా? జమ్మూ కాశ్మీర్ విషయం తీసుకొంటే జనాభా 44 లక్షలయినా దీనికి ప్రత్యేకఅస్తిత్వం ఇవ్వబడినది. భారతదేశములో దీనిసమైక్యత విషయమై ఎట్టి సందేహాలు అనుమానాలకు తావుఅవసరం లేకపోయినా ఇది చిన్నగ ఉన్నదని పంజాబ్ లో దీనిని విలీనంచేయాలని ఎవరైనా కోరుతున్నారా? తెలంగాణా జనాభాలో నాల్గింట మూడవవంతు లేని విదర్భ రాష్ట్రాన్ని గూర్చి ఏమిటి? ఇక్కడిప్రజ సంయుక్తమహారాష్ట్రం ఏర్పడగూడదని ఆందోళన జరుపుతున్నదే. సమష్టి బొంబాయి రాష్ట్రములోగాని సంయుక్త మహారాష్ట్రంలోగాని చేరుటకు విదర్భప్రజ ఏమాత్రం ఇష్టపడుటలేదు. ఒకప్పుడు బెంగాల్‌లో అస్సాం భాగమైనా నేడు అస్సాం బెంగాల్‌లో కలువాలని ఎవరూకోరరు. మనకంటె చిన్నవైన కేరళ పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు వాని ప్రమాణం చిన్నదయినందున ఆందోళన చెందుటలేదు. అయినప్పుడు తెలంగాణా రాష్ట్రం చిన్నదిగా ఉండగలదని మనం మథనపడవలసిన అవసరం ఏమీలేదు.

ప్రస్తుత మైసూరు రాష్ట్రజనాభా 91 లక్షలు మాత్రమే మనజనాభా 113 లక్షలు ఇకవైశాల్యంలో గూడా మనది 43 0 మైళ్ళయిన మైసూర్‌ది 29489 మైళ్ళు. ఇక్కడ మరొకవిధముయిన ఆందోళన సాగుతున్నది. మా రాష్ట్రం ఇలాగే ఉండాలని పరిసర కన్నడప్రాంతాలు తమలో చేరవద్దని వానిని వేరే కన్నడరాష్ట్రంగా రూపొందాలని కోరుతున్నారు. మైసూర్ ప్రజలు. జనాభా మరియు సహజసంపదలలో మనకన్నా చిన్నదయిన మధ్యభారత్ మధ్యప్రదేశ్ లో లీనమవడానికై ఇష్టపడుటలేదు. ఈ రాష్ట్రాలలో జరుగుతున్న ఆందోళన మనకు కనువిప్పు కావలెను. మన సమస్యపై వారిప్రభావంగూడా కాస్తోకూస్తో పడగలదు. ఇక పంజాబ్ రాష్ట్రం విషయమై ఆలోచిద్దాం. ప్రతిపాదితపంజాబ్ రాష్ట్రజనాభా 172 లక్షలు వైశాల్యం 8140 మైళ్ళు. ఇదిచాలా పెద్దరాష్ట్రమా? కాకున్నను దీనిని రెండుప్రాంతాలుగా విభాగించాలనే ఆందోళన కలదు.

కొన్ని స్పష్టమైన కారణాలవల్ల సితరగతి రాష్ట్రాలలో వాని ప్రత్యేకఅస్తిత్వాన్ని గూర్చి జరుగుతున్న ఆందోళనను ఇక్కడ ప్రస్తావించడంలేదు.

కమ్యూనిస్టుల అర్థంలేని వైఖరి

విశాలాంధ్ర విషయమై భారత కమ్యూనిస్టు పార్టీ సమర్థనీయం కాని విచిత్రమయిన విభానాన్ని అవలంబిస్తున్నది. దీని విభానం స్పష్టమైనదికాదు. సౌరాష్ట్ర, త్రిపురాల విషయమై కమ్యూనిస్టుపార్టీ వీని అస్తిత్వానికి భంగం కలుగరాదని వాదిస్తున్నది. సౌరాష్ట్ర జనాభా 41లక్షలు వైశాల్యం 9145 మైళ్ళు. త్రిపురా మన రాష్ట్రంలోని ఒక జిల్లాతో సమంకాదు. ఇది అతిచిన్నది. విశాలాంధ్రకొరకు అతిగా వాదించే కమ్యూనిస్టులు సౌరాష్ట్ర త్రిపురలు యథాతథంగానే ఉండాలని కోరడంలో అర్థమేమి? వారి వాదనలోని ఈ భిన్నత్వాలు వారిశోచనీయస్థితిని వ్యక్తంచేస్తున్నవి. పరిస్థితుల ఆందోళనపరచి స్వీయ ప్రాబల్యానికి స్వార్థమునకు ఒడిగట్టుతున్నారనే ఇందువల్ల తెలుస్తున్నది. వీరు తెలంగాణాకు వ్యతిరేకంగా చేసే వాదన ఇందువల్లనే అర్థంలేనిదని అంటున్నాను.

ఈ సమస్యను మనం ఇంకొక దృక్కోణంనుండి పరిశీలిద్దాం. ప్రస్తుతంజరిగే రాష్ట్రాలపునర్ నిర్మాణం ఇంతటితోఆయిపోయేది. అవసరమైనప్పుడల్లా ఇట్టి పునర్ నిర్మాణం ఏదేశములోనైనా జరుగుతూ ఉంటుంది. ఇందుకు పెక్కు పెద్ద దేశాలను ఉదాహరణగా తీసుకొనవచ్చును. పెద్ద దేశాలలో పరిపాలనా యూనిట్లసంఖ్య హెచ్చింపబడుతున్నదేకాని తగ్గింపబడుట లేదు. అయితే మనదేశములో భవిష్యత్తులో రాష్ట్రాల పునర్ నిర్మాణంగూర్చి ఇట్టి అవకాశాలు ఏమైనా ఉన్నాయా లేవా పరిశీలిద్దాం. అట్టి బీజాలు ఇప్పుడుఉన్నాయి దేశంలోని మూడు అతిపెద్ద రాష్ట్రాల గూర్చి ఆలోచిద్దాం. ఇవి యు. పి. బొంబాయి ప్రతిపాదిత మధ్య ప్రదేశ్ రాష్ట్రాలు. బొంబాయి మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో వీటిని చీలగొట్టాలనే ఆందోళన ఈ వరకునుంచే ఉన్నది. బొంబాయి నేడు కాకున్నా ఇంకొక అయిదేండ్ల తర్వాత నైనా మూడు యూనిట్లు గుజరాత్ మహారాష్ట్ర, బొంబాయి నగరంగానో లేక రెండు యూనిట్లుగానో చీలడం సత్యం. మధ్యప్రదేశ్‌లో చేరడాన్ని మధ్యభారత్ నాయకత్వం పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. ఇవాళ కాకున్నా లేపయినా ప్రతిపాదిత మధ్యప్రదేశ్ రెండు యూనిట్లలో చీలడం తప్పదు.

చిన్నరాష్ట్రాల నిర్మాణమే తగినది

యు.పి. దేశంలోకల్లా అతిపెద్దదైన రాష్ట్రం. దీనిని గూర్చి ఎక్కువగా చర్చజరిగింది. దీనిప్రస్తుతప్రమాణము తగ్గించాలని ఎస్. ఆర్. సి. సభ్యుడగు సర్దార్ పణిక్కర్ మిగతా ఇరువురు సభ్యుల అభిప్రాయాన్ని వ్యతిరేకించడం జరిగింది. యీ రాష్ట్రం విభజింపబడకుండా కాపాడటానికి బహుళ్య పండిత్ గోవింద వల్లభపంత్ కారణం కావచ్చు. అయినప్పటికీ యు. పి. విభజింపబడాలన్నవాదన వ్రేళ్ళు పాదుకొని ఉన్నది. పశ్చిమ యు.పి, ఆగ్రా, మీరట్ డివిజన్‌లలో దీని తీవ్రతను గమనింపవచ్చును. ప్రత్యేకరాష్ట్రానికై ఇవి పంజాబ్, మధ్యభారత్‌ల లోని భాగాలను కోరుతున్నవి. ఇట్టి సమస్యలకు పరిష్కారమార్గం పెక్కు పరిపాలనా యూనిట్లలో విభజించడమేనని వేరుగా చెప్పవలసిన పనిలేదు. ప్రస్తుతం యు.పి. విభజనను తప్పించుకోగలిగినా ముందు రాష్ట్రాల పునర్ నిర్మాణంలో ఇది విభజననుండి బయటపడలేదని ఘంటాపథంగా చెప్పవచ్చును.

ప్రస్తుతం మనం ఇంకొకతరగతికి చెందిన మూడురాష్ట్రాలను గూర్చి చర్చించుదాం. ఇవి పరిమాణంలో ఒకమోస్తరుపెద్దవి. జనాభాదృష్ట్యా ప్రతిపాదిత హయిద్రాబాద్ రాష్ట్రం కంటే రెండింతలు పెద్దవి. యివి బిహార్ 385 లక్షలజనాభా, పశ్చిమ బెంగాల్ 265 లక్షలు, మద్రాస్ 300 లక్షలు. ఈ రాష్ట్రాలలో విభజనను గూర్చి ఆందోళనలేదు. యివి అనగా వీనిలోని ప్రజాసామరస్యంతో ఉన్నది. బెంగాల్ మద్రాస్ రాష్ట్రాల విభజనకు ఇంకా దీర్ఘకాలము పట్టగలదు. ఇప్పటిలో అట్టిఅవకాశము లేదు. కలకత్తా, మద్రాసనగరాలు బెంగాలీ తమిళభాషలకు కేంద్రాలు బెంగాలీలు, మద్రాసీల సంస్కృతి ఆర్థిక సాంప్రదాయాలు ఇక్కడ కాన్పిస్తవి. ఉత్తర-దక్షిణ బిహార్‌లు రెండు ప్రత్యేక యూనిట్లయినా బిహార్‌లో ఇప్పుడే విభజనకు అవకాశాలు కాన్పించడంలేదు. ఇక్కడి నాయకత్వం ఐక్యంగా సమరసంగా వ్యవహరిస్తున్నది. బిహార్‌లో అభివృద్ధిస్థితిలోఉన్న ప్రాంతాల ప్రజ వెనుకబడిన ప్రాంతాల ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తున్నది. బిహారులోనే 1917 లో చాంపరాన్‌నందు గాంధీజీ సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. ఇంకా ఈప్రాంతంలో పలువురు నిస్వార్థకార్యకర్తలు పనిచేస్తున్నారు.

ఇప్పటివరకు 11 రాష్ట్రాలగూర్చి మనం చర్చించాము. ఈ పదకొండు రాష్ట్రాలలో 1. జమ్మూ కాశ్మీర్, 2. విదర్భ, 3. అస్సాం, తెలంగాణా రాష్ట్రం కన్నా ప్రమాణంలో చిన్నవి. మిగతా 8 రాష్ట్రాలలో అయిదు రాష్ట్రములందు అనగా 1. కర్ణాటక, 2. బొంబాయి, 3. మధ్యప్రదేశ్, 4. పంజాబ్, 5. ఉత్తరప్రదేశ్‌లలో మరికొంత విభజన జరుగాలన్న ఆందోళన ప్రబలముగా ఉన్నది. పెద్దరాష్ట్రాలయినా ఇప్పటిలో విభజనకు అవకాశంలేని రాష్ట్రాలు మూడు మాత్రమే. అవి: 1. మద్రాస్, 2. బిహార్, 3. పశ్చిమ బెంగాల్. ఇంకా నాలుగురాష్ట్రాల గూర్చి చర్చింపవలసిఉన్నది. యివి మనరాష్ట్రంతో పోల్చదగినంతవిగా పెద్దవికావు. అవి ఏవనగా:-

(బ్రాకెట్లలో వైశాల్యము జనాభా ఇవ్వబడింది)

1. ఆంధ్ర (64950 మైళ్ళు, 209 లక్షలు), 2. రాజస్థాన్ (132300 మైళ్ళు, 160 లక్షలు), 3. ఒరిస్సా (60140 మైళ్ళు, 146 లక్షలు), 4. కేరళ (14980 మైళ్ళు, 135లక్షలు).

ఈపదహారు రాష్ట్రాలను గూర్చి మనం చర్చించిన తరువాత ఎట్టి నిర్ణయానికి రావలసి ఉన్నది? జమ్మూ కాశ్మీర్‌ను మినహాయించి మిగతా 15 రాష్ట్రాలను మూడుతరగతులుగా వర్గీకరింపవచ్చును. అతిపెద్దవి, పెద్దవి, మధ్యప్రమాణపువి. అతిపెద్ద రాష్ట్రాలనగా 8కోట్ల కన్నాజనాభా ఎక్కువగలవి. ఇవినాల్గు. మద్రాస్ బొంబాయి, ఉత్తరప్రదేశ్, బిహార్ వీనిలో బొంబాయి, యు. పి లలో విభజనకై ఆందోళనకలదు. నుందు రాష్ట్రాల పునర్ నిర్మాణంలో ఇవి తొలి శలభాలు కాగలవు. ప్రస్తుతం నీటి పునర్నిర్మాణానికి ఆస్కే అవకాశంలేదు. ఈఅవి. పెద్ద రాష్ట్రాలు వచ్చే 10, 15 సంవత్సరాల తర్వాత ఉండకపోవచ్చును. ఇట్టి పరిస్థితులు స్పష్టంగా కాన్పిస్తున్నవి.

మధ్యప్రమాణపు రాష్ట్రాలనగా రెండు కోట్లకన్నా తక్కువజనాభాగల రాష్ట్రాలని నాఅభిప్రాయం. అవి ఇవి:-

1.	కేరళ	136 లక్షలు
2.	హైద్రాబాద్	13 ,,
3.	కర్ణాటక	190 ,,
4.	రాజస్థాన్	160 ,,
5.	పంజాబ్	172 ,,
6.	అస్సాం	97 ,,
7.	ఒరిస్సా	146 ,,
8.	విదర్భ	76 ,,

పెద్ద రాష్ట్రాలు ఇక మిగిలినవి అవి ఏవనగా:-

1.	ఆంధ్ర	209 లక్షలు
2.	మధ్యప్రదేశ్	261 ,,
3.	పశ్చిమ బెంగాల్	265 ,,

ఈమూడు పెద్దరాష్ట్రాలలో మధ్యప్రదేశ్ త్వరలో విభజింపబడే అవకాశం కలదు. మధ్యప్రమాణపు రాష్ట్రాలలోగూడా రెండింటియందు కర్ణాటక, పంజాబ్‌లలో విభజన ఆందోళన కలదు.

మధ్యప్రమాణపు రాష్ట్రాలు

పై కారణాలవల్ల కొందరు భావిస్తున్నటుల ప్రతిపాదిత హైద్రాబాద్ రాష్ట్రం చిన్నది కాబోదు. తెలంగాణా మధ్యప్రమాణపురాష్ట్రముగా మనగలదు. వాస్తవంలో నవ హైద్రాబాద్ రాష్ట్రం భవిష్యత్తులో జరుగబోవు రాష్ట్రాల పునర్ నిర్మాణానికి ఆదర్శంగా ఉండగలదు. ముందు ముందు చిన్న రాష్ట్రాల అవకాశాలు ఎక్కువగా ఉన్నాయే కాని పెద్ద రాష్ట్రాల నిర్మాణానికి అవకాశాలు అంతగా లేవనునది స్పష్టం.

ఈ వ్యాసాన్ని పూర్తిచేసేముందుగా మన జాతీయ జీవనపు అభివృద్ధి పరిణామంలో ఇట్టి ఉదాహరణనే ఇంకొకటి ఇవ్వదలుస్తున్నాను.

గ్రామ వార్తలు

సహకార బ్యాంకు ఎన్నికలు

దేవరకొండ, నవంబర్ 5

శ్రీ వెంకటరామారావు తమశీల్దారు. ఎం. పిగారి అధ్యక్షతన తేదీ 31-10-55 సాయంత్రము (5) గంటలకు సిల్వరుజూబిలీ క్లబ్ దేవరకొండలో పన్నెండవ వార్షిక మహాసభ జరిగినది. అందులో సుమారు (100) మంది సభ్యులు పాల్గొన్నారు. అధ్యక్షులు వ-కో-ఆ. యిన్స్పెక్టరు గారు సంఘ అభివృద్ధికొరకై ఉపన్యసించిరి. నాల్గు సంవత్సరముల ముసాయిదా నూటికి రు. 4/- చొ॥ పంపిణీకొరకు కుమంజాయిచ్చిరి. సన్ 1953 సంవత్సరముకొరకు (11) గురి కార్య నిర్వాహక వర్గ సభ్యులు ఎన్నుకోబడిరి. ఈ సంఘము పెట్టుబడి రు. 12000/- ముందు దీనికి డబులు రు. 24000/- అభివృద్ధికావలెనని సభవారు కోరిరి. సభలో పాల్గొన్నవారికి సెక్రటరీ శ్రీ లక్ష్మీనర్సింహ్మారెడ్డి వకీలుగారు కృతజ్ఞతలు తెల్పుతు సుమారు రాత్రి (8) గంటలకు ముగింపనైనది.

విద్యార్థుల విజ్ఞాన యాత్ర

జగిత్యాల, నవం 7

ప్రభుత్వోన్నత పాఠశాల జగిత్యాల జిల్లా కరీంనగరం నుండి 8, 9 తరగతులు మరియు పదుకొండుగురు ఉపాధ్యాయులు కలసి విద్యావ్యవస్థపై హైదరాబాద్, ఎల్లోర, అజంతాలకు వెళ్ళియుండిరి. నాందేడు లోకూడ విడిసి గురుద్వారం చూచుటకు కూడ సదవకాశం కలదిరి ఈ పర్యటన 13 అక్టోబర్ కు పొంను. తిరిగి 22 అక్టోబరుకు నమాప్తమగును.

మంచిర్యాలలో నాటకప్రదర్శన

మంచిర్యాల, నవంబరు 4

మంచిర్యాల నాటక కళాసమితి వారిచే నవంబరు 9 వ తేదీ రాత్రి 9 న్నర గంటలకు వసంతటాకీస్‌లో "నేటిన్యాయం" అను సాంఘిక నాటకం ప్రదర్శింపబడును. దీనికి శ్రీ జి. వి. సీతాంబరరావు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు ప్రారంభోత్సవము జరుపుదురు.

కొప్పల్‌లో రైతుల బైఠాయింపు సత్యాగ్రహం

కొప్పల్, నవం 7

దాదాపు 500 మంది రైతులు సహకార కేంద్ర బ్యాంకుముందు బైఠాయింపు సత్యాగ్రహం ప్రారంభించారు.

వీరికి పంపిణీకై ప్రభుత్వం మంజూరు కావించిన లక్షరూపాయలు తమకు చిక్కనందున వీరు యీపనికి పూనుకున్నారని తెలుస్తున్నది.

కొప్పల్, ఎల్బర్గ తాలూకాల సహకార సంఘాలకై ప్రభుత్వం లక్షరూపాయలిచ్చింది. ఈ ధనంతో రాయచూర్ బ్యాంక్ కార్యదర్శి అక్టోబర్ 31కి రావలసి ఉంది. కాని ఇంతవరకూ ఆతనిజాడ లేనందున రైతులు బ్యాంక్‌ముందు బైఠాయింపు సత్యాగ్రహం ప్రారంభించారు.

(ఎ. ఎన్. ఎస్)

హైద్రాబాదు సాయం కళాశాల

హైద్రాబాద్, నవం 2

హైద్రాబాద్ సాయం కళాశాలలో బి. ఏ; బి. కాం. ప్రథమ తరగతులలో నవంబరు, సెప్టెంబరు సెషన్ (1955-56) నుంచి చేరుటకు దరఖాస్తులను నవంబరు 15 మంగళవారంనుంచి 22వ తేదీ వరకు పంపవలెను. జూలై సెషన్‌కుగల కోర్సు కాలము హాజరీ మున్నగు నియమావళియే ఈ సెషన్‌కుకూడా వర్తిస్తుంది.

ఈ కాలేజీలో ఈక్రింద పేర్కొనబడిన పాఠ్యభాగములు మాత్రమే ఉంటాయి.

బి. ఏ. (ప్రథమ):-ఆర్థికశాస్త్రం (మెయిన్) చరిత్ర రాజకీయ విజ్ఞాన శాస్త్రము (సబ్సిడియర్) బి. కాం. (ప్రథమ) అడ్వాన్స్‌డ్ అకౌంటెన్సీ మరియు ఆడిటింగు.

దరఖాస్తు ఫారములను కళాశాల కార్యాలయమునుంచి అది పనిచేయు వేళలలో మధ్యాహ్నం 3-30 గంటల నుంచి రాత్రి 9-30 గంటల వరకు పొందవచ్చు. ఫారం వెల నాల్గు అణాలు.

వెనుకబడిన జాతుల విద్యార్థులకు విద్యా సౌకర్యాలు

విద్యాశాఖ కార్యదర్శి వివరణ

హైద్రాబాద్, నవం 7

రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ప్రభుత్వం తగు విద్యా సౌకర్యాలు కల్పిస్తూనే ఉన్నట్లు విద్యాశాఖ కార్యదర్శి రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఆప్షో సియేషన్ అధ్యక్షుడు శ్రీ బొజ్జం నరసింలు గారికి వ్రాసిన ఒక లేఖలో తెలియబరిచారు.

సైన్స్ తదితర కోర్సుల్లో ఉన్న సీట్లలో 8 శాతం, ఆర్ట్సులో ఉన్న సీట్లలో 5 శాతం మదర్-ఇ-దక్కన్, రియాయతీ స్కాలర్‌ప్పుల్లో 10 శాతం వెనుకబడిన తరగతులవారికి కేటాయించబడుతున్నవని ఫీజిప్పులు ఇవ్వడంలో వెనుకబడిన తరగతులవారికి ప్రాముఖ్యంకల్పించవలసిందిగా విద్యాశాఖ డైరెక్టరుకు, సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరుకు ఆదేశాలివ్వబడ్డాయనీ విద్యాశాఖ కార్యదర్శి వ్రాసినలేఖలో తెలుపబడింది.

ఇవికాక సాంఘికసేవా శాఖ నుండికూడా స్కాలర్ షిప్పులు ఇవ్వబడుతున్నాయి. సాంఘికసేవా శాఖ 1953-54 లో రు. 140466, 1954-55 లో రు. 104119 లు ఇందు నిమిత్తం వెచ్చించింది, కేంద్ర ప్రభుత్వంకూడా స్కాలర్ షిప్పులిస్తున్నది- వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ట్యూషన్ ఫీజు, పరీక్ష ఫీజుకూడా లేకుండా 20 శాతం సీట్లను కేటాయించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది. హరిజనులకు, షెడ్యూల్డు జాతులవారికి ఇవ్వబడిన కన్సెషన్లు వెనుకబడిన తరగతులరికికూడా అనువర్తింపబడుతున్నాయి. స్కాలర్‌షిప్ రేట్లు ఇతర రాష్ట్రాల్లోకన్న హైద్రాబాద్‌లో ఎక్కువకూడా ప్రభుత్వద్యోగాలకు నేరుగారి క్రూట్ చేసుకొనేటప్పుడు 18 శాతం రిజర్వు చేయబడుతున్నది. ఆరు ఉద్యోగాలుగల వియానిట్‌లోగాని మూడవ భాగపు షెడ్యూల్డు తరగతులు, డ్రయిట్ లేక వెనుకబడిన జాతులవారికి కేటాయింపబడుతున్నది.

వెనుకబడిన తరగతుల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం వద్దకు శ్రీ బొజ్జం నరసింలు గారు రాయబారంనడుపగా దాని ఫలితంగా విద్యాశాఖ కార్యదర్శి తమ లేఖలోపై అంశాలు తెలిపారు.

(ఎ. ఎన్. ఎస్.)

డిప్యూటీ సరఫరా మంత్రి

శ్రీ అరిగె రామస్వామి గారు 8 వ తేదీ ఉదయం విశాఖపట్నం వెళ్ళి ఆ రాత్రి తిరిగి నగరానికి వస్తారు. ఆయనమళ్లీ 9 వ ఉదయం ఆంధ్రోల్ వెళ్ళి 10వ తేదీ మధ్యాహ్నానికి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

తాండూర్ బొగ్గుగని పనివారల సమ్మె

కాలరీ యజమానుల వైఖరి సరిగాలేదంటూ మహాదేవ సింగ్ ప్రకటన

సికింద్రాబాద్, నవం 5

తాండూర్ కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బి. ఎస్. మహాదేవసింగ్ వెల్లంపల్లిలో జరుగుతున్న బొగ్గుగని కార్మికుల సమ్మెను గూర్చి ప్రస్తావిస్తూ సింగరేణి కాలరీస్ ఆపరేటివ్ డైరెక్టర్ గత నెల 13 వ తేదీన జరిగిన సంఘటనను గూర్చి ప్రజలలో తప్పుడు అభిప్రాయాన్ని కలిగించుటకు ప్రయత్నిస్తున్నాడని బొగ్గుగని కార్మికుల ఇబ్బందులు వాంఛితాలగూర్చి తప్పుడు ప్రచారం చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు.

ఇటీవలగా మేనేజిమెంటు మరియు కార్మికుల సంబంధాలలో ఎక్కువపొరుపులు కాన్సిస్తుండటానికి గల కారణం మేనేజిమెంటు కార్మికుల యూనియన్ బలాన్ని కొంచె పరచుటకు పన్నాగాలు పన్నుతుండటమేనని వీరన్నారు.

యూనియన్ కార్యకర్తల మేనేజిమెంటు బహు విధాలుగా ఇబ్బంది పెట్టుతున్నది. వీరికి రావలసినఇంక్రిమెంట్లు ప్రమోషన్‌లు నిరాకరింపబడటం జరుగుతున్నది. యూనియన్ వర్కింగ్ కమిటి సభ్యుల తమ పదవులకు రాజీనామా ఇవ్వమని ఒత్తిడి చేసి ఆ విధంగా వైదొలగిన తర్వాతనే వారికి ప్రమోషన్లు ఇవ్వబడినవి. తమ ఇబ్బందులు మేనేజిమెంట్‌కు తెలుపుకొనిన అట్టివారిని మాకు ఎందుకుచెప్పుతారు మీ యూనియన్‌కు చెప్పుకోపోండి అని బెదరించి కార్మిక సంఘంపట్ల వారి విశ్వాసాన్ని తగ్గించుటకు ప్రయత్నాలు జరుగుతున్నవి. కొత్తగూడెంలో వలె ఇక్కడగూడా కార్మికులకు సౌకర్యాల కలిగింపవలసినదిగా కోరగా అందుకు నిరాకరించారు.

(ఎ.ఎన్.ఎస్.)

సాధన ఔషధాలయం

రాష్ట్ర వైద్యమంత్రి ప్రారంభోత్సవం

హయిద్రాబాద్, నవంబర్ 9

రాష్ట్ర ప్రజారోగ్య వైద్యశాఖా మంత్రినవాబ్ మొహిదీనవాజ్ జంగ్ బహాదర్ నిన్న ఉదయం పలువురు వ్యాపారస్థులు తదితర ప్రముఖుల సమక్షములో సాగర్ టాకీస్ భవనమందు సాధన ఔషధాలయం (ఫార్మా) శాఖకు ప్రారంభోత్సవం జరిపారు.

ఈసందర్భంలో మాట్లాడుతూ వైద్యశాఖా మంత్రి ప్రజలకు చవుకలో మంచిమందులను అందజేయవలసిన ఆవశ్యకతను ప్రస్తావించారు. ఆయుర్వేద వైద్యప్రాశస్త్యాన్ని వక్కాణించి ఆయన ఔషధాలయానికి ప్రభుత్వంనుండి తగుసహాయం లభించగలదని హామీపలికారు.

మంత్రిగారి కోరికపై ఆంధ్రపితామహుపద్మవిభూషణ శ్రీనూడపాటి హనుమంతరావు పంతులుగారు ఔషధాలయానికి లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరిపారు.

ఈ వ్రారంభోత్సవానికై హయిద్రాబాద్ రావలసిఉన్న డా॥ నరేశ్ చంద్రఘోష్ రాజాలనందున ఆయనకుబదులు స్వాగతోపన్యాసాన్ని శ్రీ బి. సేన్ చదివారు.

అల్పాహార విందుతో సమావేశం ముగిసింది.

మా గ్రామం:- ఏదులాబాద్

మా గ్రామము నలువైపుల సుందరమైన దేవాలయములుకలవు. వానిలో ముఖ్యమైన దేవాలయము శ్రీ రంగనాయకులు. ఆండాళువారి దేవాలయము గోప్రతిసం॥ రము శ్రావణ మాసములో గొప్పఉత్సవము జరుగుచుండును. ఇందుకుతోడుగా దక్కనిలవిపు వీధులు, మేడలు కూడకలవు. ఈపురసమీపములో సుందరమైన, అతినిర్మలమైన తటాకములు, కొలనులు - తామరపద్మములతో నిండి జలపూరితమై యొప్పును. సాయం సమయము కాగా చిరుమరీమణులు, అతిరమణీయముగా ఒయ్యారముగా ఆకొలనులకు విచ్చేసి పానీయములను గొనిపోవుచుందురు. చూచువారికి ఆహ్లాదముగా కనుపట్టును. ఇదియును గాక ఆరు,ఏడు మాసములనుండి శతశ్రీల అభివృద్ధి కేంద్ర మొకటి ఏర్పడి గ్రామసేవిక శ్రీ. ఆర్. రాజాయమ్మ అనువారుపట్టణ మంతర్వ్యాపాలించుచు ప్రతిగర్భవతి శ్రీల నరయుచు శిశువుల ఆరోగ్యములు గ్రామమందలి మాలిన్యము మురికిమోరీల విషయమై ప్రతివారికి బోధించుచు తామున్నయముగా చేసి చూపుచు తోడ్పడుచున్నారు. ఇంకా పాఠశాలలో చాలబాలురకు క్రీడా వినోదములు, మహిళలకు రాట్నమువడకుట, కుట్టుట, ఏకులుచేయుట మొదలగునవి గరపుచు ప్రతిశుక్రవారము, శనివారము నియమించుకొన్న సభ్యబృందముతో సభలుసమావేశములు భజనలు సలుపుచు మాగ్రామమును కొంతో పన్నెత్తెచ్చుచున్నారు. ఇందుకు మూలము శ్రీ పూజ్య సంఘలక్ష్మి బాయిగారు.

దసరా సందర్భములో మావిద్యార్థి బృందసహితముగా శిశుకేంద్ర అధ్యక్షురాలు శ్రీమతి. ఆర్. రాంబాయమ్మ గ్రామసేవికగారి ప్రోత్సాహమున డ్రామాకూడ జరుపబడినది. బండారుదినముకూడ జరుపబడెను.

జె. విఠల్‌రావు

శ్రీ ఇంద్రపాల్ సింగ్ ప్రకటనపై సికింద్రాబాద్ డి.సి.సి. కార్యదర్శి ఖండన

సికింద్రాబాద్, నవం 7

సికింద్రాబాదు జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ కె.ఎస్. నారాయణగారిలా తెలుపుతున్నారు:

"బోలారం పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ప్రత్యేక తెలంగాణ నిర్మాణాన్ని కోరుతూ చేసిన ప్రకటన 3వతేదీ పత్రికల్లో ప్రకటింపబడింది. ప్రస్తుతం బోలారం టౌన్ కాంగ్రెస్ కమిటీ అంటూ ఏమీ లేదు. అందువల్ల స్వయంగా అధ్యక్షుడనని ప్రకటించుకున్న వ్యక్తి బోలారం కాంగ్రెస్ వాదులు ప్రత్యేక తెలంగాణాను కోరుతున్నారని ప్రజలను పెడదారిపట్టించజాలరు. అధ్యక్షుడనని చెప్పుకున్న శ్రీఇంద్రపాల్ సింగ్ కాంగ్రెస్‌లో క్రియాశీలి సభ్యుడుకూడా కాదు. కంటోన్మెంటు ప్రాంతానికి వార్డు కాంగ్రెసు కమిటీ మాత్రమే ఉంది. దాని అధ్యక్షుడు శ్రీ టి. శివయ్యగుప్త, శ్రీ సింగ్ ప్రకటన ఆశ్చర్యంకరం కాదుగాని, విచారకరం."

పాఠ్య పుస్తకముల సరఫరా

హైద్రాబాద్, నవం 7

1955-57 విద్యా సంవత్సరానికి 1 నుంచి 5 వ గ్రేడువరకు పాఠ్య పుస్తకములను విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయానికి (1955 జనవరి 20 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు పంపవలెను. ఈ పుస్తకములు, మార్పు చేయబడిన పాఠ్య ప్రణాళిక నియమావళికి అనుగుణంగా వుండవలెను. పాఠ్య ప్రణాళిక ప్రతులు ప్రతి 1 కి 12 అణాలనెలకు విద్యాశాఖ కార్యాలయంలో దొరుకుతాయి. అచ్చువేయబడిన పుస్తకములుమాత్రమే అంగీకరించబడుతాయని ప్రచురణకర్తలకు తెలియజేయడమవుతున్నది,

1955 సంవత్సరపు హైద్రాబాదు మోటారు వాహనముల పన్ను (సవరణ) చట్టం

1955 అక్టోబరు 28 వ తేదీనాటికి అసాధారణ జరీదాలో ప్రచురించబడింది.

కేంద్ర కమ్యూనికేషన్లు మంత్రి శ్రీ జగజీవన్‌రాం యీనెల 11 న

విమానంలో ఢిల్లీ వెళ్ళిపోయారు. ఆదివారమంతా ఉభయనగరాలలో ఆయన అనేకచోట్లపర్యటించి స్థానిక హరిజనులస్థితిగతులను పరిశీలించారు.

రేడియో

హైదరాబాదు

నవంబరు 9 బుధవారం

411.0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (రికా), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 (తె. వా.), 7-15 టి. వి. విశ్వనాథన్, 7-45 శకుంతలా యాగ్నికర్: గీత్, భజన్, 8-00 (ఆం. వా.), 8-15 (హిం. వా.), 8-30 అంబా పెర్షద్: ఖయాల్ దేశ్ (త్రితాల్), 8-45 మాధవరావ్: తుమ్రీ, భైరవి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-3 మిశ్రసంగీత్ (రి), 12-50 (మ. వా.), 1-00 తుమ్రీ (రి), 1-10 గీతమంజరి (రి), 1-50 (తె. వా.), 2-00 ప్రసార సమాప్తి.

3-45 పాఠశాలా కార్యక్రమం (ఇం), 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-0 అంబా పెర్షద్: ఖయాల్ పూరియాధనాశ్రీ, 5-45 మాధవరావ్: తుమ్రీ కాఫి, 6-00 కన్నడ కార్యక్రమం, 6-30 సంధ్యారాగ్ (రి), 6-40 స్థానికప్రకటనలు, 6-45 గ్రామసీమ గీతాపారాయణం ఎస్. సుబ్బారావు, 7-00 (తె. వా.), 7-15 గ్రామసీమ మెట్ట వ్యవసాయం ప్రసంగము, కమ్యూనిటీ ప్రాజెక్టుల, జా. వి. ప్ర. ప్రాంతాల ప్రగతినివేదిక పశ్చిమహైదరాబాద్, వార్తలు, అభిప్రాయాలు, బజారుధరలు, వాతావరణము, 7-45 (క. వా.), 8-00 ఒక రూపాయి ఒక పుష్పనాటిక ఉర్దూమాతృక: కృష్ణచంద్ర, 8-30 ఢిల్లీనుండి ఆంగ్ల ప్రసంగం, 8-50 శకుంతలా యాగ్నికర్: గీత్, భజన్, 9-00 (ఆం. వా.), 9-15 (ఉ. వా.), 9-30 వేదిక్ కాలకీ జీవన్‌ధూంకీ: వేద్‌దర్శన్, ప్రసంగము (హిందీ), 9-45 మాధవరావ్: ఖయాల్ దుర్బారీకన్హరా, 10-00 టి.వి. విశ్వనాథన్, 10-30 ప్రసార సమాప్తి.

పాడేయ్యవ్యాపారులు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటీ

(కల్దారు రేట్లు)

హైద్రాబాద్ 7-11-55

100 శేర్ల పల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యంకొత్త	33-0-0	36-8-0
సెంబర్లు	37-0-0	42-8-0
సాంబర్లు	44-8-0	50-0-0
నూకలు	20-0-0	28-0-0
గొట్టెబియ్యం	30-0-0	33-0-0
వరంగల్ సాంబర్లు	52-0-0	56-0-0
దొడ్డుబియ్యం పాతవి		40-0-0
కందులు పెద్దవి	42-0-0	47-0-0
కందులుచిన్నవి	40-8-0	40-10-0
మినుములు	42-0-0	44-14-0
లంకలు	30-0-0	30-0-0
సెనగలు	27-0-0	30-0-0
బెల్లం	15-0-0	20-0-0
తెల్లజొన్నలు	23-0-0	27-0-0
మిరపకాయలు	100-0-0	135-0-0
పసుపు	185-0-0	200-0-0
పెసళ్ళు	28-2-0	35-1-0
ఉల్లిగడ్డకొత్తది	20-0-0	25-0-0
ఉల్లిగడ్డ పాతది	30-0-0	32-0-0
చింతపండు	20-0-0	32-0-0
కుసుమలు	27-0-0	28-8-0
తెల్లనువ్వులు	65-0-0	75-0-0
కొత్తఇలాతికాయచిన్నది		28-8-0
చిన్నయిలాతిపలుకుకొత్తది		2-12-0
ఇలాతిపలుకు చి॥ (సం॥ 1కి)		27-8-0
బోధన్‌శక్కరి (సం॥ 1 కి)		86-8-0
ఆముదాలు	35-0-0	3 -8-0
పెద్దకందిపప్పు	58-0-0	60-0-0
చిన్నకందిపప్పు		52-0-0
శనగపప్పు	34-0-0	38-0-0
పెసరపప్పు	44-0-0	48-0-0
మినుపపప్పు	60-0-0	62-0-0
లంకపిండి		38-0-0
ధనియాలు	90-0-0	95-0-0
నోమ	55-0-0	65-0-0
12 శేర్ల మణుము		
అల్లం	5-0-0	6-0-0
యెల్లిగడ్డ	8-12-0	6-0-0
పల్కునూనె		10-6-0
40 శేర్ల మణుము		
నెయ్యి	100-0-0	110-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, నవం 4	
ప్రారంభ ధర	33.54
గింపు ధరము	33.54

సెంట్రల్ రైల్వే

1955 దీపావళిసెలవుల సందర్భంలో కన్సెషనల్ టికెట్లు 1955 నవంబర్ 10 వ తేదీనుండి 15 వరకు కన్సెషనల్ రిటర్న్ టికెట్లు 1 3/4 (ఒకటి మరియు నాల్గింట మూడు వంతుల) సింగిల్ జర్నీ రేటుపై అన్ని రైల్వేలపై 150 మైళ్ళు లేక అంతకన్నా ఎక్కువ దూరానికి ఇవ్వబడగలవు. 150 మైళ్లలోపు స్టేషన్‌లకుగూడా కన్సెషనల్ టికెట్లు ఇవ్వబడగలవు కాని వీనిపై 150 మైళ్లకే చార్జి చేయబడుతుంది. ఈ విధముగా ఇవ్వబడే కన్సెషన్ రేటు రెండు సింగిల్ జర్నీ ఛార్జీలకన్నా తక్కువ ఉండేపక్షంలోనే కన్సెషనల్ రిటర్న్ టికెటు ఇవ్వబడగలదు.

రిటర్న్ టికెట్లు ఇవ్వబడిన తేదీనుండి లేక అడ్వాన్సుగా జారీచేయబడిన ప్రయాణం ప్రారంభించినదానినుండి 15 రోజులలోగా వినియోగించుకొనవచ్చును. వెళ్ళేప్పుడుగాని లేక తిరిగివచ్చేప్పుడు ప్రయాణాన్ని ఆపగూడదు ప్రయాణీకులు తాము తిరుగు ప్రయాణాన్ని ప్రారంభించేప్పుడు అక్కడి బుకింగ్ ఆఫీస్‌లోఇచ్చి దానిపై తేదీ వేయించుకొనవలెను. ప్రయాణీకులు తమ తిరుగుప్రయాణమును టికెటుపై తేదీ వేయించుకొనకుండా చేసినచో వెళ్ళేప్పుడుగాని లేక తిరిగివచ్చేప్పుడుగాని మధ్యలో ఆగినచో టికెట్లులేకుండా ప్రయాణంచేస్తున్నవారిక్రింద లెక్కపెట్టబడగలరు.

అమలులోఉన్న నిబంధనలు షర్తుల అనుసరించి టికెట్లు ఇస్యూచేయబడుతవి ఆయాస్టేషన్ మాస్టర్లనుండి పూర్తివివరాల పొందవచ్చును.

సికింద్రాబాద్
7 నవంబర్ 1955

6 వ సంయుక్త వారము.
నేషనల్ ఆర్ట్సు వారి
"జయ సింహ"
(తెలుగు)
చిత్రా రమత్ చౌదరి
సికింద్రాబాదు. హైద్రాబాదు. వరంగల్.
హనుమాన్ రాయ్‌మార్.
Lrvpix. చమ్రియా రిలీజ్.

11-11-1955 నుండి గొప్ప విడుదల.
మా సినిమా ప్రేక్షకులకు దీపావళి కానుక.
ఎ. వి. యమ్. వారి
'వదిన'

తారలు: నాగేశ్వరరావు, సావిత్రి, కన్నాంబ, పండరీబాయ్, రేలంగి, గుమ్మడి, నారాయణరాపు.
దర్శకత్వం: ఎమ్. వి. రామన్.
ఒకే పర్యాయము:-
సాగర్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.
మార్కండేయ వరంగల్. పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్.
నాగేశ్వర్ కొత్తగూడెం. రోజ్, కరీంనగర్.
మరియు మహబూబ్‌నగర్ అండ్ ఖమ్మంమెట్టులలో కూడ విడుదల కానున్నది.
రాజశ్రీ పిక్చర్స్ లిమిటెడ్ విడుదల.

ప్రకటన
ఇందుమూలముగ సమస్త ప్రజలకు తెలియపరచడమేమనగా [illegible] గారుయగు కోటా [illegible] వెంకయ్య సా॥ [illegible] తాలూకా జిల్లా [illegible] పూర్వులు సంపాదించిన భూమిని స్థిర ఆస్తి వారు తెలియకుండ విక్రయించవలచినాడు. కావున ఎవరైన కొనదలచినయడల పెట్లనేరదు, ఒకవేళ కొన్నయడల ఆ బాధ్యత మీయందె యుండగలదు.
ఇట్లు
కోట పరీక్షన్,
వ॥ వెంకయ్య.
కులం పెరక,
సా॥ రామన్నపేట తాలూకా.

ప్రతిరోజు ఒకే ఆట 2-15 గం॥
నవంబరు 8, 9, 10 తేదీలలో
"పేదరైతు"
(తెలుగు)
తారాగణం:- అంజలి, రేలంగి, సి. ఎస్. ఆర్.
కమల్ టాకీస్, చాదరుఘాట్.

10 వ సంయుక్త వారము.
అన్నపూర్ణా వారి
'దొంగరాముడు'
దర్శకుడు: కె. వి. రెడ్డి BSC. (Hons)
తారాగణం: సావిత్రి, నాగేశ్వరరావు, రేలంగి, సూర్యకాంతం, జమున, జగ్గయ్య, ఆర్. నాగేశ్వరరావు.
సాగర్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.
4 వ వారం మార్కండేయ వరంగల్. 2 వ వారం రమేష్ నిజామాబాదు.
ఆలిండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్. (Cima) నేడు 2 ఆటలు 6-0 మరియు 9-30 గం॥

Edited Printed Publishedpby. N. Narotham Reddy M. A
at the Golconda Press for Golkonda Publications Ltd. Hyderabad